Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

PRAJA TELEVISION
The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 117 | హైదరాబాద్ | బుధవారం 18 మార్చి 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# ఫాంహౌస్ డ్రగ్స్ కేసుపైసిట్

## సుధీర్‌బాబు నేతృత్వంలో 9 మందితో ఏర్పాటు



మొయినాబాద్ డ్రగ్స్ పార్టీ కేసులో కీలక మలుపు

సమావేశం అజెండా ఏమిటి?

పోలీసులపై కాల్పులు జరపాల్సిన అవసరమేమొచ్చింది?

ఎవరినైనా తప్పించే ప్రయత్నాలు జరిగాయా?

3 నెలల్లో దర్యాప్తు పూర్తికి ఆదేశం

మార్చి 16 (ప్రజాతీర్పు)

డ్రగ్స్ పార్టీ వెనుక దుబాయి పంచాయితీ పేరిట 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథనం రాజకీయ వర్గాల్లో తీవ్ర ప్రకంపనాలు సృష్టించింది. పలువురు పెద్దల బినామీ కేదార్ దుబాయిలో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించడం, ఆ సమయంలో అక్కడ ఉన్నారని ఆరోపణలు ఎదుర్కొన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి కొందరు పెద్దల కోసం మొయినాబాద్‌లోని తన ఫాంహౌస్‌లో డ్రగ్స్ పార్టీ ఏర్పాటు చేసిన వైనంపై ఆంధ్రజ్యోతి సంచలన కథనాన్ని ప్రచురించింది. దీంతో, ఈ దుబాయి కోణం సహా కేసు మూలాలు వెలికి తీయడానికి ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుధీర్‌బాబు ఆధ్వర్యంలో 9 మంది సభ్యులతో సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ శివధర్‌రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కేసు దర్యాప్తును మూడు నెలల్లో పూర్తి చేసి చార్జిషీట్

- మిగతా 2వ పేజీలో



# ఒక్కో రైతుకు 25 వేల బోనస్

సన్న ధాన్యం పండించే రైతుకు క్వింటాకు రూ.500

మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చాం

బీఆర్ఎస్ నేతలకు ఆడబిడ్డలపై ఏమాత్రం గౌరవం లేదు

అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

-2లో



ఆ మహిళలకు ప్రసూతి సెలవును

# నిరాకరించొద్దు

## అది రాజ్యాంగ విరుద్ధం: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, మార్చి 17: దత్తత తీసుకున్న బిడ్డ వయస్సుతో సంబంధం లేకుండా, దత్తత తీసుకున్న తల్లికి వేతనంతో కూడిన 12 వారాల ప్రసూతి సెలవుకు అర్హత ఉండాలని సుప్రీంకోర్టు ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం తీర్పు ఇచ్చింది. మూడు నెలల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలను దత్తత తీసుకునే మహిళలకు ప్రసూతి సెలవును నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు మంగళవారం పేర్కొంది. దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు, బిడ్డకు గౌరవప్రదమైన జీవితం గడిపే హక్కు ఉందని కూడా కోర్టు గుర్తించింది. దత్తత తీసుకున్న బిడ్డ వయస్సుతో సంబంధం లేకుండా, దత్తత తీసుకున్న తల్లికి 12 వారాల ప్రసూతి సెలవుకు అర్హత ఉండాలని జస్టిస్ పర్దివాలా, జస్టిస్ మహాదేవన్లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. 'తల్లి జీవితంలోకి బిడ్డ ఏ విధంగా వస్తుందనే దానిని బట్టి మాతృత్వ రక్షణ ఉద్దేశ్యం మారదు. మూడు నెలల కంటే తక్కువ వయస్సు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళలతో, పెద్ద వయస్సు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళల పరిస్థితి కూడా సమానమే," అని సుప్రీంకోర్టు పేర్కొంది.



# కేటీఆర్ X మంత్రులు

## శాసన సభలో తీవ్ర స్థాయిలో వాదోప వాదాలు

ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా విమర్శలు, ప్రతి విమర్శలు

ధన్యవాదాలు ఎందుకు తెలపాలన్న కేటీఆర్

ప్రభుత్వానికి, సీఎం సంతకానికి జీరో వాల్యూ అంటూ ఎద్దేవా

కేటీఆర్ ప్రసంగిస్తుండగా జోక్యం చేసుకున్న ఐదుగురు అమాత్యులు

ప్రభుత్వ పథకాలు ప్రస్తావిస్తూ దీటుగా జవాబు..

సభను పక్కదారి పట్టిస్తున్నారంటూ ఫైర్

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు చట్టబద్ధతను ప్రశ్నిస్తూ, ఆ ఆరు అంశాలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వం అన్ని విధాలా విఫలమైందని ధ్వజమెత్తారు. కేటీఆర్‌కు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్రస్థాయిలో కౌంటర్ ఇచ్చారు.

మార్చి 16 (ప్రజాతీర్పు)

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల రెండోరోజు మంగళవారం అధికార, ప్రతిపక్ష సభ్యుల సవాళ్లు, ప్రతిసవాళ్లకు శాసనసభ వేదికైంది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడే సమయంలో విపక్ష బీఆర్ఎస్, అధికార కాంగ్రెస్ సభ్యుల మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వర్సెస్ మంత్రులు అన్నట్టుగా సభ సాగింది. కేటీఆర్.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు చట్టబద్ధతను ప్రశ్నిస్తూ, ఆ ఆరు అంశాలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వం అన్ని విధాలా విఫలమైందని ధ్వజమెత్తారు. కేటీఆర్‌కు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క,

- మిగతా 2వ పేజీలో



డ్రగ్స్ టెస్ట్‌కు సీఎం వస్తారు..

# మీ నేతలను తీసుకురండి

బీ ఫాం తీసుకుని పోటీ చేసిన ప్రతి ఒక్కరికీ డ్రగ్స్ టెస్ట్

బీఆర్ఎస్ పాలన రాష్ట్రాన్ని మత్తుమయం చేసింది

డ్రగ్స్‌ను అరికట్టేందుకు ఈగల్ టీమ్‌ను ఏర్పాటు చేసింది

మండలిలో మహేశ్‌కుమార్ గౌడ్

-2లో



# భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు కుట్ర

## ఒక అమెరికన్ సహా ఆరుగురు ఉక్రెయిన్ పౌరుల అరెస్టు

ఈ నెల 27 వరకూ జ్యుడిషియల్ కస్టడీ

మయన్మార్ మీదుగా మిజోరంకి నిందితులు

నిషేధిత తీవ్రవాద సంస్థలకు ఆయుధాల అందజేత

వారి మొబైల్ ఫోన్ల డేటా విశ్లేషణ ఆధారంగా ఎన్ఐఏ కేసు

-2లో



# ఖర్గేతో సీఎం రేవంత్ భేటీ

న్యూఢిల్లీ: ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం వేర్వేరుగా భేటీ అయ్యారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి ఇటీవల ఎన్నికల్లో రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని ఖర్గే, కేసీల వద్దకు తీసుకెళ్లిన ముఖ్యమంత్రి ఆయన్ను పరిచయం చేశారు. ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి మొన్నటి వరకు ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా వేం నరేందర్‌రెడ్డి చేసిన కృషిని వారికి వివరించారు. కాగా.. రాజ్యసభ సభ్యుడిగా తనకు అవకాశం ఇచ్చినందుకు ఖర్గే, కేసీలకు వేం నరేందర్‌రెడ్డి

- మిగతా 2వ పేజీలో



-2లో

# పాక్ మారణహోమం

## కాబూల్ ఆసుపత్రిపై భీకర దాడులు

400 మంది మృతి.. మృతులసంఖ్య పెరిగే అవకాశం

## డ్రగ్స్ టెస్ట్‌కు సీఎం వస్తారు..

# మీ నేతలను తీసుకురండి

- బీ ఫాం తీసుకుని పోటీ చేసిన ప్రతి ఒక్కరికీ డ్రగ్స్ టెస్ట్ చేయిస్తాం
- బీఆర్ఎస్ పాలన రాష్ట్రాన్ని మత్తుమయం చేసింది
- ప్రజాప్రభుత్వం డ్రగ్స్‌ను అరికట్టేందుకు ఈగల్ టీమ్‌ను ఏర్పాటు చేసింది
- మండలిలో మహేశ్‌కుమార్ గౌడ్



హైదరాబాద్: పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో మాదకద్రవ్యాల విక్రయాలు విచ్చలవిడిగా జరిగాయని ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్‌కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చాక్లెట్ల రూపంలో కొకైన్ ఎక్కడపడితే అక్కడ దొరికిందని ఆరోపించారు. డ్రగ్స్‌తో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మార్చేశారని, చిన్నపిల్లలు కూడా మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డారని, తల్లిదండ్రులు పిల్లలను రక్షించుకునేందుకు ఎంతో ఆందోళన చెందారన్నారు. ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగంపై మంగళవారం శాసనమండలిలో కృతజ్ఞత తీర్మానాన్ని మహేశ్ గౌడ్ ప్రవేశపెట్టారు. మరో సభ్యుడు అద్దంకి దయాకర్ ఈ తీర్మానాన్ని బలపర్చారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదు పూర్తిస్థాయిలో అమలయ్యాయని, ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. మరో మూడేళ్ల సమయం ఉందని, ఈ లోపు ప్రతి హామీని అమలు చేస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో వంద సీట్లు తగ్గకుండా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఇటీవల మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో పరిస్థితి చూస్తే పరిస్థితి ఆందోళనకరంగా కనిపించిందని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిగా చట్టసభలకు ఎన్నికైన వాళ్లే మాదకద్రవ్యాలు వాడుతూ బహిరంగంగా దొరకడం సిగ్గుచేటన్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటుంటే బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో విమర్శలు చేయడం దారుణమని మండిపడ్డారు. బాధ్యత గల ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి, పార్లమెంటు సభ్యుడిగా ఉన్న వ్యక్తి బహిరంగంగా డ్రగ్స్ తీసుకోవడంతో సమాజానికి ఏం సందేశం ఇవ్వదలుచుకున్నారో అర్థం కావడం లేదని దుయ్యబట్టారు. ఇంత ఘోరం జరిగినా ఆ పార్టీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఇంతలో బీఆర్ఎస్ సభ్యులు కలగజేసుకునే ప్రయత్నం చేయగా, మహేశ్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్షనేత కేసీఆర్‌ను, యువనేత కేటీఆర్‌ను అసెంబ్లీకి తీసుకొచ్చి డ్రగ్స్ టెస్టు చేయించాలని డిమాండ్ చేశారు. రేపే ముహూర్తం ఖరారు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన వస్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఒప్పించి పరీక్ష చేయిస్తామన్నారు. అంతేకాకుండా బీఆర్ఎస్ బీఫామ్‌పై పోటీ చేసిన వాళ్లందరికీ డ్రగ్స్ టెస్టు చేయించాలని, కాంగ్రెస్ సభ్యులంతా కూడా ఈ పరీక్షలు చేయించుకుంటారని సవాలు విసిరారు. రాష్ట్రంలో సామాన్యులు బతికే పరిస్థితి లేకుండా చేశారని, అందుకే రేవంత్‌రెడ్డి డ్రగ్స్‌రహిత రాష్ట్రంగా మార్చేందుకు ఈగల్ టీమ్ ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులోకి తెస్తున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చివేశారని ఆగ్రహించారు. అమలు కాని హామీలిచ్చి కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి విమర్శించారు. రెండేళ్లు గడిచినా హామీల అమలును దాటవేస్తూ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. మహిళలకు రూ.2,500, కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అంటూ కామారెడ్డి డిక్లరేషన్, రైతులకు ఇచ్చిన హామీలు ఇలా అన్నింటా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. స్వయం ఉపాధి రుణాలు అంటూ గతేడాది చేసిన ఆర్భాటం ఇప్పుడు జాడలేదని దుయ్యబట్టారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తామని చెప్పి చేతులెత్తేసిందన్నారు. యూరియా కోసం రైతులు కిలోమీటర్ల కొద్దీ లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు మోసపోయాయని, ఏవర్గం కూడా సంతోషంగా లేదని వ్యాఖ్యానించారు.

# భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు కుట్ర

**ఒక అమెరికన్ సహా ఆరుగురు ఉక్రెయిన్ పౌరుల అరెస్టు**

**ఈ నెల 27 వరకూ జ్యుడిషియల్ కస్టడీ**

**మయన్మార్ మీదుగా మిజోరంలోకి నిందితులు**

**నిషేధిత తీవ్రవాద సంస్థలకు ఆయుధాల అందజేత**

**వారి మొబైల్ ఫోన్ల డేటా విశ్లేషణ ఆధారంగా ఎన్ఐఏ కేసు**



న్యూఢిల్లీ, మార్చి 17: భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు కుట్ర చేసినందుకు గతవారం ఒక అమెరికన్‌తోపాటు ఆరుగురు ఉక్రెయిన్ పౌరులను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు అరెస్టు చేశారు. వారిపై శనివారం కేసు నమోదు చేసిన ఎన్ఐఏ అధికారులు. పాటియాల హౌస్ కోర్టులో ప్రవేశ పెట్టగా తొలుత 3 రోజులు.. సోమవారం ఈ నెల 27 వరకూ జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ప్రశాంత్ శర్మ ఆదేశాలు జారీ చేశారు. వారిపై చట్ట విరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టంలోని 18వ సెక్షన్, ఇతర సెక్షన్ల ఆధారంగా కేసు నమోదైంది. మయన్మార్ మీదుగా మిజోరంలో అడుగు పెట్టిన అనుమానితుల వద్ద నిషేధిత ప్రాంతాల్లో పర్యటనకు అనుమతించే పత్రాలేమీ లేవు. అనుమానితుల వద్ద గల మొబైల్ ఫోన్ల డేటా విశ్లేషణ ఆధారంగా వారిపై కేసు నమోదు చేసినట్లు ఎన్ఐఏ తెలిపింది. వీరు భారత్ మీదుగా మయన్మార్‌కు డ్రోన్లలో ఆయుధాలు సరఫరా చేస్తున్నట్లు అభియోగాలున్నాయి. దీంతోపాటు భారత్‌లోని నిషేధిత తీవ్రవాద సంస్థలకు వారు ఆయుధాలు అందజేసి, శిక్షణ ఇచ్చినట్లు ఆధారాలు లభించాయి.

# కేటీఆర్ X మంత్రులు

## శాసన సభలో తీవ్ర స్థాయిలో వాదోప వాదాలు

హైదరాబాద్: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల రెండోరోజు మంగళవారం అధికార, ప్రతిపక్ష సభ్యుల సవాళ్లు, ప్రతిసవాళ్లకు శాసనసభ వేదికైంది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడే సమయంలో విపక్ష బీఆర్ఎస్, అధికార కాంగ్రెస్ సభ్యుల మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వర్సెస్ మంత్రులు అన్నట్టుగా సభ సాగింది. కేటీఆర్.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు చట్టబద్ధతను ప్రశ్నిస్తూ, ఆ ఆరు అంశాలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వం అన్ని విధాలా విఫలమైందని ధ్వజమెత్తారు. కేటీఆర్‌కు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్రస్థాయిలో కౌంటర్ ఇచ్చారు. సుమారు 1.40 గంటల పాటు మాట్లాడిన కేటీఆర్.. గవర్నర్ ప్రసంగంలోని అంశాలతో పాటు రెండున్నరేళ్ల ప్రభుత్వ పనితీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో ప్రభు త్వం విఫలమైనందుకు ధన్యవాదాలు తెలపాలా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన రేషన్‌కార్డుల విషయంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మధ్య సమన్వయ లోపం ఉందని వ్యాఖ్యానించారు. 6 గ్యారంటీలకు చట్టబద్ధత అన్న సీఎం సంతకానికి విలువలేకుండా పోయిందని విమర్శించారు. ఎందుకు చట్టబద్ధత కల్పించలేదని ప్రశ్నించారు. దీనిపై సిట్ వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి, సీఎం సంతకానికి జీరో వాల్యూ అంటూ ఎద్దేవా చేశారు. కేటీఆర్ ప్రసంగానికి పలుమార్లు అడ్డుపడిన మంత్రులు.. ప్రతి విమర్శలకు దిగారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఉచిత విద్యుత్, సన్నబియ్యం, మహిళలకు ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వంటి పథకాలను ప్రస్తావించారు. గవర్నర్ ప్రసంగాన్ని చదివి ఉపన్యాసా లు ఇవ్వాలని మంత్రి శ్రీధర్‌బాబు హితవు పలికా రు. గోబెల్స్ సదస్సులో రూ.లక్షల కోట్లు పెట్టుబడు లు వచ్చాయని చెప్తున్నా, టీజీఐపీసీ గణాంకాలు అందుకు భిన్నంగా ఉన్నాయన్న కేటీఆర్ వ్యాఖ్యల పై స్పందిస్తూ.. ఎంఓయూలు కుదిరినా అవి ఆచరణలోకి వచ్చేందుకు సమయం పడుతుందంటూ వివరణ ఇచ్చారు. మంత్రి కోమటిరెడ్డి.. తెల్లరేషన్‌కార్డులు, సన్న బియ్యం వంటి అంశాలను ప్రస్తావిస్తూ కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశా రు. మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా మిస్ బ్రిటన్ చేసిన ఆరోపణలను కేటీఆర్ ప్రస్తావించడంపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి..సీతక్కకు మద్దతుగా మాట్లాడారు. అనర్హత పిటిషన్లపై కేటీఆర్ మాట్లాడినప్పుడు మంత్రి పొంగులేటి..కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. 'శోభాకృత నామ, క్రోధీకృత నామ సంవత్సరాలు పోయాయి. విశ్వావసునామ సంవత్సరం 19న పోతోంది. రేపు పరాభవ నామ సంవత్సరంలో అడుగుపెడుతున్నాం. ఈ రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మిగిలింది పరిహాసమే. ప్రతి సంవత్సరం పరిహాసనామ సంవత్సరమే. ఉగాదులు వస్తున్నయి.. పోతున్నయి. గ్యారంటీలు మాత్రం రావడం లేదు. గవర్నర్ ప్రసంగంలో గ్యారంటీలు, డిక్లరేషన్ల ఊసే లేదు. మూడో బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నా రు. ప్రభుత్వ అర్ధభాగం గడిచిపోయింది. ఫస్ట్ హాఫ్ డిజాస్టర్. సినిమా పేరు అభయహస్తం.. లోపల కథ చూస్తే భస్మాసుర హస్తం అని ప్రజలకు అర్థమైంది. మూడు ముక్కల్లో చెప్పాలంటే హామీలు ఎగ్గొట్టు.. కట్టిన వాటిని కూలగొట్టు.. ఉన్న పథకాలను చెడ గొట్టు..అన్నట్టుగా కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలన ఉంది..' అంటూ బీఆర్ఎస్ సభ్యుడు కేటీ రామారావు ధ్వజమెత్తారు. రైతు భరోసా, మహాలక్ష్మీ, గృహజ్యోతి, చేయూత, యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లను ఉద్దేశించి..ఈ ఆరు గ్యారంటీల (అభయ హస్తం) ఫైలు ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. ఆ ఫైలు ఆచూకీ కోసం సిట్ వేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శాసనసభలో జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. 'ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ఫైలుపై సీఎం రేవంత్ తొలి సంతకం చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధి, సంకల్పానికి నిదర్శనమని 2023 డిసెంబర్ 15న కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన తన తొలి ప్రసంగంలో నాటి గవర్నర్ తమిళిసై పేర్కొన్నారు. సీఎం సంతకం చేసిన ఆ ఫైల్ ఎక్కడ పోయింది? ఎఫ్ఎస్–ఎల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయిందా? తొలి కేబినెట్‌లోనే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు. ఇప్పటికే 5060 కేబినెట్ సమావేశాలు జరిగినా అతీగతీ లేదు. కొంతమంది ఆస్తులకు జీరో వేల్యూ చేసినట్టు సీఎం రేవంత్ అన్నారు. సీఎం సంతకానికి, ఆయన సంతకం చేసిన ఫైల్‌కి, మీ గ్యారంటీల కార్డుకి, మీ డిక్లరేషన్లకి, విశ్వసనీయత కోల్పోయిన మీ ప్రభుత్వానికే జీరో వేల్యూ..' అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. 'ఆరు గ్యారంటీలతో ఏటా ప్రతి కుటుంబానికి రూ.2.50 లక్షల లబ్ధి కలుగుతుందని హామీ ఇచ్చారు. ఏటా రూ.2.75 లక్షల కోట్లను కేటాయించాల్సి ఉంటుంది. ఆ మేరకు ఖర్చు చేశారా? రూ.2.5 లక్షల లబ్ధి పొందిన ఒక్క కుటుంబాన్నైనా చూపించగలరా? నేనే రాజు నేనే మంత్రి.. అని మిడిసిపడ్డ వారెవరూ సంపదలను, పదవులను మూటగట్టుకుని పోలేదని భాగవతంలో బలి చక్రవర్తి అన్నారు..' అని కేటీఆర్ గుర్తు చేశారు. ఇటీవల 'నేనే రాజు..నేనే మంత్రి' అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించడంపై పరోక్ష విమర్శలు చేశారు. 'ధన్యవాద తీర్మానంపై చర్చలో ఎవరికి ధన్యవాదాలు చెప్పాలి? రూ.4 వేల పెన్షన్ కోసం నిరీక్షిస్తున్న 46 లక్షల మందికా? రూ.6 వేల పెన్షన్ కోసం నిరీక్షిస్తున్న దివ్యాంగులకా? యూరియా బస్తాల కోసం లాఠీ దెబ్బలు తింటున్న 72 లక్షల మంది రైతులకా? డీఏలు, పీఆర్సీ, బెనిఫిట్స్ అందని 10 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకా? నెలకు రూ.2,500 కోసం నిరీక్షిస్తున్న కోటి 65 లక్షల మంది ఆడపడుచులకా? విషాహారంతో చస్తున్న లక్షలాది మంది విద్యార్థులు ధన్యవాదాలు చెప్పాలా?..' అని కేటీఆర్ నిలదీశారు. 'ఇండియా టీ 20 వరల్డ్ కప్ గెలిచింది. 420 వరల్డ్ కప్ పెడితే గెలిచేది కాంగ్రెస్సే. నేను కర్ణుడిలాంటి వాడిని అని ఇటీవల సీఎం అన్నారు. ఎన్నికలయ్యాక కుంభకర్ణుడు అయ్యారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరి గినా తెలంగాణలో గొప్ప పాలన చేస్తున్నామంటూ ప్రజాధనంతో ప్రకటనలు ఇస్తున్నారు. పీసీ సర్కారు మాయాజాలాన్ని ఈ సర్కారు మరిపించింది. అట్టర్ ఫ్లాప్ సినిమాకి సంబరాలు చేస్తారా?. ఢిల్లీకి పోయి నిధులు తెస్తారనుకుంటే ఇచ్చి వస్తున్నారు. చెప్పుకోవడానికి ఏం ఉంది? బాకీలు..బకాయిలు.. డైవర్షన్లు.. కమీషన్లు. బుల్డోజర్ల చప్పుళ్లు..బూతుల మోతలు. ఆల్‌టైమ్ రికార్డు అప్పులు.. క్యూలైన్‌లో చెప్పులు. 420 హామీల ఎగనామాలు.. మూడున్నర కోట్ల మందికి పంగనామాలు. నోటిఫికేషన్లు నిల్.. లూటిఫికేషన్లు ఫుల్లు. చెక్‌డ్యామ్‌ల పేల్చివేతలు..అడుగడుగున అణచివేత. క్రెడిట్ చౌర్యం.. భూముల బేరం. స్కాముల కళకళ.. స్కీముల వెలవెల. రైతన్నలకు బేడీలు.. నిరుద్యోగులపై లాఠీలు. ఫిరాయింపుల కంపు.. బస్సు చార్జీల వాయింపు. ఫుడ్ పాయిజనింగ్ చావులు.. ఫుట్‌బాల్ సరదాలు. గల్లీల్లో చెత్తకుప్పలు.. ఢిల్లీలో విమానయాత్రలు. మాటలు ధడేల్.. చేతలు తుఫేల్. దరఖాస్తులు.. దండాలు.. దస్తర్లు..' అంటూ కేటీఆర్ ధ్వజమెత్తారు.



# పాక్ మారణహోమం

### కాబూల్ ఆసుపత్రిపై భీకర దాడులు

### 400 మంది మృతి.. మృతులసంఖ్య పెరిగే అవకాశం

కాబూల్, మార్చి 17: ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్‌లో పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడులు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. సోమవారంరాత్రి మాదకద్రవ్యాల వ్యసనం నుంచి విముక్తి పొందేందుకు చికిత్స అందిస్తున్న 'ఒమిడ్ అడిక్షన్ ట్రీట్మెంట్ హాస్పిటల్' లక్ష్యంగా పాక్ యుద్ధ విమానాలు క్షిపణులతో బీభత్సంగా దాడులు చేశాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు 400 మంది మృత్యువుపాలు కాగా మరో 250 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని తాలిబన్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. పాక్ జరిపిన వైమానిక దాడుల్లో దాదాపు రెండువేల పడకల సామర్థ్యం కలిగిన ఈ భారీ ఆసుపత్రి భవనం కుప్పకూలింది. వందలాది మంది రోగులు నిద్రలో ఉండటంతో వందల సంఖ్యలో మృతుల్లో ఎక్కువ మంది పేద రోగులు, ఆసుపత్రి సిబ్బంది ఉన్నట్లు సమాచారం. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని, శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు రెస్క్యూ టీమ్స్ శ్రమిస్తున్నాయని అధికారులు తెలిపారు. అయితే, పాకిస్తాన్ ఈ ఆరోపణను 'అసత్యం, తప్పుదోవ పట్టించేది' అని ఖండించింది. సోమవారం రాత్రి తమ దాడులు కచ్చితమైనవని, కేవలం సైనిక స్థావరాలు, ఉగ్రవాద మద్దతు మౌలిక సదుపాయాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నాయని పేర్కొంది. పౌర ఆసుపత్రిపై దాడి చేయడం అంతర్జాతీయ నిబంధనలకు విరుద్ధమని, ఇది మానవత్వానికి వ్యతిరేకమైన నేరమని తాలిబన్ ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ మండిపడ్డారు. ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. బాధితుల కుటుంబాలకు ఆఫ్ఘనిస్తాన్‌లోని ఐక్యరాజ్యసమితి సహాయక మిషన్ (యునామా) సంతాపం తెలిపింది. ఆఫ్ఘనిస్తాన్, పాకిస్థాన్ల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల వల్ల పౌరులు తీవ్రంగా నష్టపోతున్నారని ఐక్యరాజ్యసమితి మిషన్ పేర్కొంది. ఈ దాడులపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ ఆందోళన వ్యక్తం చేశారు. వివాదాలను పరిష్కరించడానికి చర్చలు, సంప్రదింపులు మాత్రమే సమర్థవంతమైన మార్గమని ఆయన అన్నారు. కాబూల్‌లోని ఒక ఆసుపత్రిపై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడిలో 400 మందికి పైగా అమాయకులు ప్రాణాలు కోల్పోవడంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఇది సైనిక చర్య ముసుగులో జరిగిన మారణహోమం అని, పాకిస్థాన్ చర్య క్షమించరానిదని మండిపడింది. పాక్ చేపట్టిన ఈ దుశ్చర్య ఆఫ్ఘనిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దారుణమైన దాడి అని, ఇది ప్రాంతీయ శాంతి, స్థిరత్వానికి ప్రత్యక్ష ముప్పు అని భారత్ స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు శాంతి, కరుణకు ప్రతీకగా భావించే పవిత్ర రంజాన్ మాసంలో ఈ దాడికి పాల్పడటం మరింత హేయమైన చర్య అని భారత్ పేర్కొంది.

# ఒక్కో రైతుకు 25 వేలు బోనస్

### సన్న ధాన్య పండించే రైతుకు క్వింటాకు రూ. 500

### అసెంబ్లీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

సన్నాలకు ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ ప్రకటించడంతో రైతులు ఉత్సాహంగా వానాకాలంలో సాగు ప్రారంభించారు. గతంలో మెదక్ జిల్లా వ్యాప్తంగా 48 వేల ఎకరాల్లో సాగుచేసిన సన్నాలు.. ఈసారి రెట్టింపైన విస్తీర్ణంలో నాట్లుపెట్టారు. వానాకాలం సన్నాలు నాణ్యంగా ఉండటంతో మార్కెట్‌లో మంచి ధర దక్కుతుంది. వర్షాలు సమృద్ధిగా పడటంతో దిగుబడి 25 లక్షల క్వింటాళ్లకు చేరుకోనున్నదని అంచనా. ఒక్కో రైతు రెండు ఎకరాల్లో పంట వేస్తే సుమారు రూ.25 వేల అదనపు ఆదాయం పొందనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో.. ముఖ్యంగా మెదక్ జిల్లాలో వరి రైతులు ఈ వానాకాలం సీజన్‌లో సన్న రకాల సాగుపై అధిక ఆసక్తి కనబరిచారు. రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించడంతో.. సాధారణ ధర కంటే ఎక్కువ ఆదాయం పొందవచ్చనే ఉద్దేశంతో అనేకమంది రైతులు ఈ రకాల నాట్లకు ముందుకు వచ్చారు. ఈ ఏడాది మెదక్ ప్రాంతంలో సన్న వరి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. గతంలో సుమారు 48 వేల ఎకరాలలో మాత్రమే సాగు చేసిన రైతులు, ప్రస్తుత సీజన్‌లో దాదాపు రెట్టింపు అంటే 96,343 ఎకరాలకు విస్తరించారు. జిల్లాలో మొత్తం వరి సాగు విస్తీర్ణం 2,96,531 ఎకరాలుగా నమోదైంది. నాణ్యత విషయంలో సన్నాలు ఉత్తమమైనవి. సాధారణంగా వడ్లను మర పట్టించినప్పుడు తక్కువగా నూకలు పోవడం, మంచి రుచి ఉండటం వలన రైతులు తమ ఇంటి అవసరాల కోసం కూడా ఈ రకాలను పండిస్తుంటారు. ప్రస్తుతం చాలా చోట్ల పంట పొట్ట దశకు చేరుకుని.. గింజలు పాలు పోసుకునే దశలో ఉంది. ఈసారి వర్షాలు సమృద్ధిగా కురవడంతో పంట దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చీడపీడల బెడద ఉన్నా, సరైన నివారణ పద్ధతులు పాటిస్తే ప్రతి ఎకరం నుండి 20 నుంచి 25 క్వింటాళ్ల వరకు దిగుబడిని ఆశించవచ్చు. ఈ సీజన్‌లో మెదక్ రైతులు మొత్తం 25 లక్షల క్వింటాళ్ల సన్నాల దిగుబడిని సాధిస్తారని అంచనా వేస్తున్నారు నిపుణులు. ప్రభుత్వం మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 చొప్పున అదనంగా బోనస్ ఇస్తుండటం రైతులకు పెద్ద ఊరట. దీని ద్వారా జిల్లా రైతులకు అదనంగా రూ. 125 కోట్లు లభించనున్నాయి. ఒక్కో రైతు సరాసరి రెండెకరాల్లో ఈ పంట వేసినా.. సుమారు రూ. 25,000 వరకు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంది.

# ఆ మహిళలకు ప్రసూతి సెలవును నిరాకరించొద్దు

### అది రాజ్యాంగ విరుద్ధం: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, మార్చి 17: దత్తత తీసుకున్న బిడ్డ వయస్సుతో సంబంధం లేకుండా, దత్తత తీసుకున్న తల్లికి వేతనంతో కూడిన 12 వారాల ప్రసూతి సెలవుకు అర్హత ఉండాలని సుప్రీంకోర్టు ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం తీర్పు ఇచ్చింది. మూడు నెలల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలను దత్తత తీసుకునే మహిళలకు ప్రసూతి సెలవును నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు మంగళవారం పేర్కొంది. దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు, బిడ్డకు గౌరవప్రదమైన జీవితం గడిపే హక్కు ఉందని కూడా కోర్టు గుర్తించింది. దత్తత తీసుకున్న బిడ్డ వయస్సుతో సంబంధం లేకుండా, దత్తత తీసుకున్న తల్లికి 12 వారాల ప్రసూతి సెలవుకు అర్హత ఉండాలని జస్టిస్ పర్దివాలా, జస్టిస్ మహాదేవన్లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. 'తల్లి జీవితంలోకి బిడ్డ ఏ విధంగా వస్తుందనే దానిని బట్టి మాతృత్వ రక్షణ ఉద్దేశ్యం మారదు. మూడు నెలల కంటే తక్కువ వయస్సు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళలతో, పెద్ద వయస్సు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళల పరిస్థితి కూడా సమానమే," అని సుప్రీంకోర్టు పేర్కొంది.



# పోలీస్ స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 17.**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక”లో భాగంగా పోలీస్ స్టేషన్‌లో ‘ప్రేమిసెస్ మెయింటెనెన్స్ -- క్లీన్ ḁ గ్రీన్’ కార్యక్రమం నిర్వహణ. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు ఆహ్లాదకరమైన వాతావరణం కలిగించే విధంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఉండాలని ఒక మంచి ఉద్దేశంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో ‘ప్రేమిసెస్ మెయింటెనెన్స్ -- క్లీన్ ḁ గ్రీన్’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలలో ఉన్న చెత్తను తొలగించడం, పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడం ద్వారా ప్రజలకు మంచి వాతావరణం కల్పించడమే అన్నారు.



# గీతంకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు అవార్డు

- స్థిరమైన మద్దతు, నిస్వార్థ నిబద్ధతకు గుర్తింపుగా అందజేసిన మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి

**పటాన్ చేరు, మార్చి 17 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

ఎన్టీఆర్ మెమెరియల్ ట్రస్టు చేపట్టిన కార్యక్రమాలకు హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అందిస్తున్న ఉదారమైన విరాళాలు, స్థిరమైన మద్దతుకు గుర్తింపుగా మంగళవారం ఒక జ్ఞాపికను, అవార్డును అందజేశారు. ఈ ప్రశంసా పత్రంలో గీతం యొక్క నిస్వార్థ నిబద్ధతను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, నిరుపేదల జీవితాలలో సానుకూల మార్పు తీసుకురావడంలో దాని ప్రయత్నాలు కీలక పాత్ర పోషించాయని, విస్తృత సమాజానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని పేర్కొన్నారు ఈ పురస్కారాన్ని ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి చేతుల మీదుగా గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మకు అందజేశారు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత నాలుగేళ్లగా గీతంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను చురుకుగా నిర్వహిస్తున్నారు. రక్తదానం యొక్క ప్రాణరక్షక ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, విద్యార్థులలో కరుణ, సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తిని పెంపొందిస్తున్నారు ప్రాణాలను కాపాడటంలో సహాయపడి, ఇతరులను కూడా ఇటువంటి గొప్ప కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించే విద్యార్థుల ఉదారతను, నిస్వార్థ సహకారాన్ని నిర్వాహకులు ప్రశంసించడంతో ఈ కార్యక్రమానికి విస్తృత ప్రశంసలు లభించాయి. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, గీతం డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు తదితరులు ఈ అవార్డును అందుకోవడంపై హర్షాతిరేకాలు వ్యక్తపరిచారు ఇటువంటి ప్రభావవంతమైన సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

# జగిత్యాల జిల్లాలో కలకలం

## గర్భిణి అని కూడా చూడకుండా భార్యను చంపిన భర్త.

**జగిత్యాల రూరల్, మార్చి17 (ప్రజాతీర్పు )**



జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో సభ్య సమాజం తలదించుకునే ఘటన చోటుచేసుకుంది. కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన భార్యను, కడుపులో పెరుగుతున్న బిడ్డను కూడా చూడకుండా ఓ భర్త కిరాతకంగా చంపేశాడు. స్థానిక సమాచారం ప్రకారం, మాదాపూర్ గ్రామానికి చెందిన దంపతుల మధ్య గత కొంతకాలంగా చిన్నపాటి కుటుంబ కలహాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే శనివారం రాత్రి మళ్ళీ గొడవ మొదలైంది. స్వల్ప విషయానికే ఆగ్రహానికి లోనైన భర్త, విచక్షణ కోల్పోయి భార్యపై దాడికి దిగాడు. నాలుగు నెలల గర్భిణి అని కూడా చూడకుండా భార్యపై తీవ్రంగా దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. నిండు గర్భిణిని అత్యంత దారుణంగా హతమార్చడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. హత్యకు గల ఖచ్చితమైన కారణాలపై ఆరా తీస్తున్నారు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**కొప్పరపు రాజు రెడ్డి, మార్చ్ 17 (ప్రజా తీర్పు)**

మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం నుండి పది లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను మంగళవారం సర్పంచి ఎర్రల జానకి రాజు ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ తో కలిసి ప్రారంభించారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన కోసం ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గడివేరి ప్రవీణ్, ఏఎంసి వైస్ చైర్మన్ చిలువరి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏ ఈ పి ఆర్,ఉప సర్పంచ్ చింతలపల్లి పద్మ, వార్డు సభ్యులు సొల్లు బాలయ్య, చేత వేణి మహేష్ బండి పెలి రమేష్, కొమిరే రమ, గ్రామ శాఖ అధ్యక్షుడు పైడిపల్లి శంకర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ లో “ఎం ఎం సీ”ఆఫీస్ నిర్మాణం

- స్థలాన్ని పరిశీలించిన అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీలు.
- సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన నేతలు.

**ఉప్పల్, మార్చ్ 17 (ప్రజాతీర్పు)**



ఉప్పల్ లో మూసీ ఒడ్డున(ఉప్పల్ భగాయత్) మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్(ఎంఎంసీ) కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జీలు ల మధుయాష్కి గౌడ్ (ఎల్బీనగర్), తోటకూర వజ్రేష్ యాదవ్ (మేడ్చల్), మందుముల పరమేశ్వర్‌రెడ్డి(ఉప్పల్) పేర్కొన్నారు. ఉప్పల్ భగాయత్‌లో 10 ఎకరాలలో రూ.98 కోట్లతో ఆధునిక హంగులతో చరిత్రలో నిలిచిపోయేలా ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేయనున్నట్టుగా చెప్పారు. అందరికీ అందుబాటులో ఉండేలా ఉప్పల్ లో ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేసేందుకు అంగీకరించిన సీఎం రేవంత్‌రెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం మధుయాష్కి గౌడ్, తోటకూర వజ్రేష్ యాదవ్,మందుముల పరమేశ్వర్‌రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,మాజీ బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్,మాజీ కార్పొరేటర్ లు బొంతు శ్రీదేవి,ధన్పాల్,పవని రెడ్డి,డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు భగాయత్ లోని ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేయబోయే స్థలాన్ని పరిశీలించారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం మేరకు ఉప్పల్ భగాయత్‌ను సంబంధిత విభాగాల అధికారులు ఎంపిక చేశారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఎంఎంసీ పరిధిలోని ఉప్పల్, మల్కాజిగిరి, ఎల్బీనగర్, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప్పల్ ప్రాంతం అనువైనదన్నారు. అన్ని నియోజకవర్గాల వారికి కూడా అందుబాటులో ఉంటుందన్నారు. దీంతోనే మూసీ ఒడ్డున ఉప్పల్ భగాయత్‌లో ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేయనున్నట్టుగా చెప్పారు.

# బాధితుల వద్దకే ఆన్సైట్ ఎఫ్ఐఆర్ ద్వారా కేసుల నమోదు

## జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ .

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 17.**



సంఘటనా స్థలంలోనే ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ -- జిల్లాలో ఇప్పటివరకు 5 కేసులు నమోదు. ప్రజలకు మరింత వేగవంతమైన, సౌకర్యవంతమైన పోలీస్ సేవలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ కీలక ముందడుగు వేసిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. రాష్ట్ర డీజీపీ గారి ఆదేశాల మేరకు కొన్ని ప్రత్యేక నేరాల్లో బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా, వారి వద్దకే వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చేసే “ఆన్సైట్ ఎఫ్ఐఆర్” విధానాన్ని జిల్లా వ్యాప్తశీగా అమలు చేస్తున్నామని అన్నారు. నేరం జరిగిన తరువాత శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్న బాధితులకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లడం ఒక భారంగా మారకూడదనే ఉద్దేశంతో ఈ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు ఎస్పీ గారు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో ఈ విధానం అమలులో ఉందని తెలిపారు. ఇప్పటికే ఈ విధానం ద్వారా జిల్లాలో 5 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితుల వద్ద నుంచే ఫిర్యాదును స్వీకరిస్తారు. ఫిర్యాదుదారులు డయల్ 100కు కాల్ చేసినా, నేరుగా సమాచారం ఇచ్చినా వెంటనే స్పందించి ట్యాబ్‌ల ద్వారా ఆన్లైన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు. రోడ్డు ప్రమాదాలు, గొడవలు వంటి ఘటనల్లో గాయపడిన వారికి తక్షణ వైద్యసాయం అందిస్తూ ఆసుపత్రికి తరలిస్తారు. ఈ ఆన్సైట్ ఎఫ్ఐఆర్ విధానం ద్వారా రోడ్డు ప్రమాదాలు, గొడవలు, దొంగతనాలు, భార్యాభర్తల వివాదాలు, వేధింపులు, అనుమానాస్పద మృతులు వంటి కేసులను సంఘటనా స్థలంలోనే తక్షణం నమోదు చేసే అవకాశం కలుగుతుంది. ఈ విధానం ద్వారా బాధితులకు త్వరిత న్యాయం అందించడమే కాకుండా, పోలీస్ సేవలపై ప్రజల నమ్మకం మరింత పెరుగుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.

# జమ్మికుంటలో త్వరలోనే ఆహ్లాదకర ‘చెరువు’ సుందరీకరణ..!

**జమ్మికుంట మార్చి 17 ప్రజాతీర్పు**



జమ్మికుంట పట్టణ పరిధిలో ఉన్నటువంటి నాయిని చెరువును పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా పట్టణవాసులకు, మరియు చుట్టుపక్కల పల్లెవాసులు పట్టణానికి వస్తే ఒక చూడదగ్గ ప్రదేశంలా ఉండడం కోసం నాయిని చెరువు సుందరీకరణ కోసం అధికా రులతో కలిసి సందర్శించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ నాయిని చెరువును పర్యాటకులు సందర్శించే ఒక పర్యాటక ప్రాంతంలాగా సుందరీకరణ చేయాలని మంచి ఆహ్లాదకరమైన వాతావరణం కలిగినటువంటి ప్రదేశం కాబట్టి అతి త్వరలోనే ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ, ఏఈ, మున్సిపల్ ఏఈ వికాస్ తదితరులు పాల్గొన్నారు..



# కాసిపేట ఒకటో గనిపై ధర్నా

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 17**

మంచిర్యాల జిల్లా కాసిపేట మైన్ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంగళవారం కాసిపేట 1వ గని యందు ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా చేసి గని మేనేజర్ సతీష్, మెమొరండం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, పిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ, మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు సమస్యల, పరిష్కారానికి అనేకసార్లు యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కరించడం లో నిర్లక్ష్యం చేస్తున్న యాజమాన్యం వైఖరిని ఖండిస్తున్నాం మెడికల్ బోర్డు పాత పద్ధతిలో కొనసాగించి అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలి. సొంతింటి పథకం త్వరగా అమలు చేసి కార్మికులకు పట్టుకొనుటకు భూమి మరియు డబ్బులు సమకూర్చాలి. పేస్ట్ పై ఇన్కమ్ టాక్స్ యాజమాన్యమే చెల్లించాలి సింగరేణి కి రావలసింది 50 వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలి. డిస్మిస్ అయిన కార్మికులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి. మారు పేర్లు పెండింగ్లో పెట్టిన వారి వెంటనే క్లియర్ చేసి ఉద్యోగాలు ఇవ్వాలి. చీ-1 సర్కులర్ రద్దుచేసి పాత విధానమే కొనసాగించాలి. నూతన బొగ్గు బ్లాకులు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలి సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని తగ్గించాలి. ఓర్ మెన్స్, సర్దార్, ఎలక్ట్రికల్, మెకానికల్, సూపర్వైజర్స్ క్లర్క్స్ వివిధ డిజిగ్నేషన్లో ఉన్న వారందరికీ క్యాడర్ స్కీం అమలుపరచాలి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబల్ కోలలు రద్దుచేసి పాత చట్టాలని అమలు చేయాలి. ఈ సమస్యలపై సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలో నేను చేయడం జరిగింది, మరియు రేపు అనగా తేదీ: 18-03-2026 సేవ్ సింగరేణి ప్రచార జాత శ్రీరాంపూర్ నుండి ప్రారంభమవుతుంది ఈ జాతకు ముఖ్య అతిథులుగా కొత్తగూడెం శాసనసభ్యులు యూనియన్ గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ కోనేని సాంబశివరావు, యూనియన్ అధ్యక్షులు స్వాస్థ్య వేజ్ బోర్డు సభ్యులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య , యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొరిమి రాజ్ కుమార్, సెంట్రల్ నాయకులందరూ విచ్చేయించి ప్రారంభించి అన్ని ఏరియాలో ప్రచారం నిర్వహించుకొని కార్మికులను చైతన్యం చేస్తూ మైన్స్ డిపార్ట్మెంట్స్ మరియు కాలనీలలో సింగరేణి పరిస్థితులు అవగాహన తెలియజేస్తూ ఈనెల 30 తారీకు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముట్టడి ధర్నా కార్యక్రమం జరుగును కావున కార్మికులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా మనవి చేయుచున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వర్క్ ఇన్స్పెక్టర్ జి రంజిత్ కుమార్, యస్.అశోక్, చౌడ లింగయ్య, బియ్యాల రాజన్న సీట్ కమిటీ సభ్యులు కామెర రాములు, ఆంజనేయులు, సతీష్, మీనుగు లక్ష్మీనారాయణ పిట్ కార్యదర్శి కాసిపేట వన్ ఇంక్లైన్.

# పోలీస్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు

**కొప్పరపు రాజు రెడ్డి, మార్చ్ 17 (ప్రజా తీర్పు)**



సిద్దిపేట సిపి ఆదేశానుసారం పోలీస్ సిబ్బందికి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి మాధురి ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బిపి,షుగర్ పరీక్షలు చేశారు. నిత్యము ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్యవంతంగా ఉండాలని ఆరోగ్య ఖాకి కార్యక్రమంలో పరీక్ష నిర్వహించామని ఎస్సై బోయిని సౌజన్య తెలిపారు. ఏఎస్ఐ శంకర్రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు అంతర్జాతీయ విషయాలపై అవగాహన పెంపొందించాలి...

## అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) బి. ఎస్. లత

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 17.**




విద్యార్థులలో అంతర్జాతీయ అంశాలపై అవగాహన పెంపొందించేందుకు జిల్లా విద్యాశాఖ మరియు జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం నాడు నమూనా ఐక్యరాజ్యసమితి కార్యక్రమాన్ని కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్. లత మాట్లాడుతూ వనరులపై అధిపత్యము కోసమే అనేక యుద్ధాలు జరిగాయని ప్రస్తుతం కూడా చమురుపై ఆధిపత్యం కోసం యుద్ధాలు జరుగుతున్నాయని తెలిపి మనం ఇతరులపై ఆధారపడకుండా మనకు మనమే అనగా ప్రతి గ్రామం స్వయం సమృద్ధి సాధించేలా విద్యార్థులందరూ కృషి చేయాలని ఆశించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధ వాతావరణం లో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని, ప్రపంచశాంతిని కాపాడటంలో అంతర్జాతీయ సంస్థలు కీలక పాత్ర పోషించాలని లేదంటే మూడవ ప్రపంచ యుద్ధం సంభవిస్తే ప్రపంచం మొత్తం అంతమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించి పిల్లలు ఇట్టి కార్యక్రమంలో పలు విషయాలపై అవగాహన చేసుకుంటే అవి ఉపయోగకరంగా ఉండి భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము మాట్లాడుతూ తక్కువ సమయంలో విద్యార్థులను సిద్ధం చేసి పిల్లలకు మంచి మార్గదర్శనం చేసిన ఉపాధ్యాయులను చురుకుగా పాల్గొన్న విద్యార్థులను అభినందించి ఇటువంటి కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలు తరతరాలకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది విద్యార్థులు వివిధ పాఠశాలల నుండి వివిధ దేశాల ప్రతినిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు చంద్రశేఖర్ రెడ్డి , సత్యనారాయణ, నీరజా, మహేష్ లు మరియు జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఫోరం అధ్యక్షుడు జోగ రవి ,కార్యదర్శి దాసరి రామస్వామి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు భోనగిరి దేవయ్య కొమరయ్య , మహేష్, జక్కుల రవి అజీమ్, పద్మ, సతీష్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 'సేవ్ సింగరేణి'లో భాగంగా శాంతి గని మైన్‌పై ధర్నా

(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మార్చి 17



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లోని శాంతిగని మైన్ మీద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంతెన రమేష్ అధ్యక్షతన సేవ్ సింగరేణి కార్యక్రమం లో భాగంగా శాంతి గని మైన్ మీద ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామ్రేడ్ చిప్పనర్సయ్యా,పాల్గొని సుదీర్ఘమైన ప్రసంగం చేయడం జరిగింది,ఇందులో భాగంగా ఈ మీటింగ్ ను ఉద్దేశించి శాంతిగని మైన్ పిట్ సెక్రటరీ దాసరి తిరుపతి గౌడ్ ఈ క్రింది డిమాండ్ల మీద ప్రసంగించడం జరిగింది

**డిమాండ్స్**

1) సింగరేణి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 50,వేల కోట్ల రూపాయల ను వెంటనే సింగరేణికి ఇవ్వాలి. 2) మెడికల్ బోర్డు ను పాత పద్ధతిలోనే త్వరితగతిన కొనసాగించాలి. 3) కార్పొరేట్ స్థాయి స్ట్రక్చర్ మీటింగులో గుర్తింపు సంఘంతో ఒప్పందం కుదుర్చుకున్న అంశాలను వెంటనే అమలు చేయాలీ 4) పార్క్స్ పై ఇన్కమ్ టాక్స్ ను కోల్ ఇండియా లో మాదిరిగా సింగరేణి యాజమాన్యం చెల్లించాలి 5) నూతన బొగ్గు బ్లాకులను చేపట్టి ఉద్యోగ భద్రత కల్పించి సింగరేణిని కాపాడాలి 6)చీ- 1 సర్కులర్ను రద్దు చేసి పాత విధానంలోనే పునరుదరించాలి 7) సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ను హైదరాబాద్ లో ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలీ 8)150/200 మాస్టర్ల నిబంధన పై క్రమశిక్షణ చేయను రాదు చేయాలి

9) కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలీ 10) మున్సిపల్ పరిధిలోని కళ్యాణికి రాజ (మందమర్రి) క్వార్టర్లు లేని కార్మికులకు ఇంటి కిరాయి (ఎ=లూ)చెల్లించాలి ఈ పై డిమాండ్ల మీద ధర్నా నిర్వహించి కార్మికుల నినాదాలతో గని మేనేజర్ కి మెమొరాండం ఇవ్వడం జరిగింది ఈ మీటింగలో హాజరైన వారు పొట్ల రాయలింగు, దాడి రమేష్, బబ్బెర రామకృష్ణ, దుర్గం రాజేష్, కొట్నాల శ్రీకాంత్, ఎల్లబోయిన గణేష్, బియ్యాల వెంకటేష్, సమ్మెట శ్రావణ్, జనార్దన్, అంజత్ ఖాన్, కొత్తపల్లి రాజేష్, బొంకురి రామచందర్, పులిపాక స్వామి దాస్, ఇనుముల రాయమల్లు, అలాగే మైన్స్ కమిటీ సభ్యులు, సేఫ్టీ కమిటీ సభ్యులు, క్యాంటీన్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది



## కేజీబీవీ పాఠశాల కళాశాల లో విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ

(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మార్చి 17

మంచిర్యాల జిల్లాలో కేజీబీవీ పాఠశాల కళాశాల నస్పూర్ లో 56 మంది విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేసిన కార్పొరేటర్ శ్రీమతి పుట్ట యశోద మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత, ఈ సందర్భంగా మాట్లాడుతూ కేజీబీవీ లస్పూర్ పాఠశాలలో విద్యార్థులందరికీ కంటి పరీక్షలు స్క్రీనింగ్ చేసిన తర్వాత వారికి వారిలో 56 మంది విద్యార్థులకు కంటి అద్దాలు రావడం జరిగినది వారికి కంటి అద్దాలను పంపిణీ చేసి సరైన రీతిలో వాడాలని పరీక్షలలో ఎంతో ఉపయోగపడతావని అదేవిధంగా కంటికి సంబంధించిన వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దూరదృష్టి తో చాలామంది లోపంతో ఉన్నందున వారికి తగు జాగ్రత్తలు తీసుకొనడం పోషకాహారాలు తీసుకొనడం విటమిన్ ఏకు సంబంధించిన ఆహార పదార్థాలు మరియు ఆకుకూరలు తినడం ద్వారా విటమిన్ ఏ సమృద్ధిగా లభిస్తుంది దీని ద్వారా మనము కంటికి సంబంధించిన చిన్న చిన్న వ్యాధులను దూరం చేసుకోవచ్చును ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ అంధత్వ నివారణ మరియు ఆర్ బి ఎస్ కే కార్యక్రమంలో ద్వారా జిల్లాకు 165 మంది పిల్లలకు కంటి అద్దాలు రావడం జరిగినది అదేవిధంగా కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు క్యాన్సర్లు రాకుండా నిరోధించే బాలికలకు ఇచ్చే హెచ్పీవీ వ్యాక్సినేషన్ మరియు రక్తహీనత రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పోషకాహారులు మరియు వైద్యులు ఇచ్చే మందులను సక్రమంగా వాడడం కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం చిన్న చిన్న వ్యాధులకు తక్షణమే స్పందించి మందులు తీసుకొనడం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి మౌనిక, తాసిల్దార్ నస్పూర్ సంతోష్ అదేవిధంగా వైద్యులు డాక్టర్ వెంకటేష్,డాక్టర్ హరిప్రియ, ఆర్ బి ఎస్ కే వైద్యులు వైద్య సిబ్బంది సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు,ఆర్ఎస్ పద్మ, మార్త సునీల్,మరియు కంటికి సంబంధించిన జిల్లా నోడల్ అధికారి శ్రీ శంకర్,మరియు జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు నర్మెట్టలో వ్యవసాయ, రైతు మహోత్సవం

రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,

సిద్దిపేట మర్చి17 (ప్రజా తీర్పు ప్రతినిధి)



ప్రత్యేక ఆకర్షణగా వ్యవసాయ, ఉద్యానవన మరియు పశు సంవర్ధక రంగాలకు సంబంధించిన ప్రత్యేక స్టాల్స్,బ్యాంకులు ఎఫ్ పి ఓ లు, స్టార్టప్‌లు మరియు ప్రైవేట్ కంపెనీల ప్రదర్శనలు మరియు అధికారులు, శాస్త్రవేత్తలతో రైతులకు ప్రత్యేక ముఖాముఖీ కార్యక్రమాలు 22వ తేదీ సాయంత్రం 4.00 గం లకి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం మరియు రైతు భరోసా నిధుల విడుదల కావున ఈ వేడుకలో ప్రజాప్రతినిధులు, ఆదర్శ రైతులు, మరియు రైతు బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి.



## ప్రకృతి వ్యవసాయ సాగుతో మరింత ఆరోగ్యం

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మార్చి 17

ప్రకృతి వ్యవసాయ సాగుతో ప్రజల జీవన ప్రమాణాన్ని మరింత పెంపొందించవచ్చని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాలలో జాతీయ మిషన్ ఫర్ ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత అందించి రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సాగులో సహజ సిద్ధమైన సేంద్రియ ఎరువులు, సాగు పద్ధతులు అవలంబించడం ద్వారా ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులు సాధించవచ్చని, తద్వారా ప్రజలకు మరింత ఆరోగ్యవంతమైన ఆహార ఉత్పత్తులను అందించవచ్చని తెలిపారు. రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని, పంట సాగులో రైతులకు అవసరమైన మెలకువలను అందించి అధిక దిగుబడి సాధించేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. 10 సంవత్సరాల పాటు ప్రకృతి వ్యవసాయ సాగు చేయడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, ప్రకృతి వ్యవసాయ రైతు కొట్టే రవీందర్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 15 రైతువేదికలలో 1 వేయి 875 మందితో వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పథకం పురోగతి దిశగా జిల్లాలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆత్మ చైర్మన్ సింగతి మురళీ, కార్పొరేటర్లు రాజన్న, బియ్యాల త్రివేణి, కమల, లగిశెట్టి రాజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారూ

## కొత్త విద్యుత్ మీటర్ల పంపిణీ

చెన్నారావుపేట మార్చి 17 (ప్రజాతీర్పు)

మండల పరిధిలోని శంకరం తండా మరియు బాపు నగర్ గ్రామ పంచాయతీ పరిధిలలో మంగళవారం నాడు నూతన విద్యుత్ మీటర్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. పీఎం-జేయూజీఏపథకంలో భాగంగా మీటర్ కనెక్షన్ లేని బిపిఎల్ వినియోగదారులకు, ప్రభుత్వ పాఠశాలలకు,అంగన్వాడీ కేంద్రాలకు ఈ కొత్త విద్యుత్ మీటర్ల కనెక్షన్లను మంజూరు చేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు సీఈ ప్రాజెక్ట్స్ సురేందర్, డిఈ ఆపరేషన్ తిరుపతి, డి ఈ కన్స్ట్రక్షన్ హరి నాయక్, ఏడిఈ లు జానకిరామ్ రెడ్డి,శ్రీధర్, ఇంచార్జ్ ఏఈ సంపత్ లు పాల్గొని మీటర్ల పంపిణీని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎస్ సిబ్బంది రమేష్, స్థానిక పోలీసు సిబ్బంది విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గ్యారంటీలు ఏవి.? కాంగ్రెస్ సర్కార్‌పై కమలదళం సమరభేరి.!

బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు డిమాండ్.

జమ్మికుంట మార్చి 17 ప్రజాతీర్పు

బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల ప్రకారం జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా లో ధర్నా నిర్వహించి, బైక్ ర్యాలీగా తహశీల్దార్ ఆఫీస్ కి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, స్థానిక ప్రజా సమస్యలను పరిష్కారించాలని వినతి పత్రం సమర్పించారు,ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మున్సిపల్ కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, కనుమల్ల గణపతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడి 27 నెలలు గడుస్తున్నా, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ ల్లో ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలేదని, మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు నెలకు 2500 రూపాయలు, కళ్యాణలక్ష్మి తో పాటు తులం బంగారం, ఇంటర్ విద్యార్థినిలకీ స్కూటీ, రైతులకు రైతు భరోసా కింద సంవత్సరానికి 15000 రూపాయలు, నిరుపేదలకు ఇళ్ళ పట్టాలు, కొత్త పెన్షన్ మరియు పెన్షన్ రెండు వేల రూపాయలను నాలుగు వేలకు పెంచుతామని దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి హామీలను నెరవేర్చడంలో విఫలం చెందారని విమర్శిస్తూ, రేవంత్ రెడ్డి పరిపాలన చాతకావడం లేదని వెంటనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈకార్యక్రమంలో కైలాసకొటి గణేష్, గుర్రం పరుశురాం, తుర్పాటి శంకర్, కొరె రవి, అప్పం మధు, మోతె స్వామి, రాకేష్ ఠాకూర్, తిరుపతి యాదవ్, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, అడువాల శ్రీధర్, కేస స్వరూప, రాయబారపు సురేష్, ఆకుల పోచయ్య, తిరుపతి, మేడిపల్లి మహేష్, యాంసాని సమ్మయ్య, మురికి మహేష్, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భాస్కర్

సుభాష్ నగర్, మార్చ్ 17 (ప్రజా తీర్పు)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప తెలుగు తల్లి నగర్ లో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మరియు కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పోలే శ్రీకాంత్ , ప్రముఖ నాయకులు శ్రీ పుప్పాల భాస్కర్ , సీనియర్ నాయకులు శ్రీ గుబ్బల లక్ష్మీనారాయణ హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం కమిటీ సభ్యులు నిర్వహించిన ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని భక్తులతో కలిసి ఉత్సాహంగా వేడుకలను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు అయిన పసుల కృష్ణ , శేఖర్ , స్వరూప రెడ్డి , ప్రభాకర్ రెడ్డి , పసుల లక్ష్మి , బాలకృష్ణ , రామకృష్ణ , లక్ష్మణ్ , డేవిడ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి ఆసధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

కరీంనగర్, మార్చి 17 (ప్రజాతీర్పు)

మహమ్మద్ ప్రవక్త బోధనలు చాలా విలువైనవని మరియు మానవ శ్రేయస్సుకై ఉపకరిస్తాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉ విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కరీంనగర్లోని కరీంనగర్ ఫంక్షన్ ప్యాలెస్ లో పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి ఇఫ్తార్ విందుకు సుధా చైర్మన్ శ్రీ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు చేసేటువంటి కఠినమైన ఉపవాస దీక్ష చాలా సత్ఫలితాలు ఇవ్వడమే కాకుండా వారి యొక్క జీవితంలో విజయాలు అందిస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వాళ్ళు చెప్పారు. నరేందర్ రెడ్డి గారు చేసేటువంటి సేవలు స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు. "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ విఎన్ఆర్ ఫౌండేషన్ ఆరంభం నాటి నుండి ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని మరియు ప్రవక్త యొక్క ఆశీస్సులు ప్రతి ఒక్కరి మీద ఉండాలని మరియు సమాజ శ్రేయస్సుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ శాంతికి ప్రతీక అయిన రంజాన్ పండుగను ప్రతి ఒక్కరు ఘనంగా జరుపుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ కుమార్ గారు, పలువురు ముస్లిం మత పెద్దలు, మైనార్టీ కార్పోరేటర్లు పాల్గొన్నారు.



# స్వయంభు శ్రీ గుండుమల్లన్న స్వామి ఉగాది జాతర ఉత్సవాలు

( కుమారస్వామి, ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మార్చి 17





తెలుగు సంవత్సరాది ఉగాదిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలోని తిరుమలాపురం (పిడి) గ్రామంలో గల స్వయంభు శ్రీ గుండు మల్లన్న స్వామి వారి ఉగాది ఉత్సాహాలు ఆలయంలో నేటి నుంచి జరుగు జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడును.ఈనెల 18న బుధవారం నుండి 20న శుక్రవారం వరకు మూడు రోజులపాటు జరుగు జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మొదటి రోజు ఉదయం 8 గంటల నుండి స్వామివారి ఉత్సవ మూర్తులతో శోభయాత్ర,మధ్యాహ్నం ఎడ్లబండ్ల పోటీలు,ఎడ్ల బండ్ల పోటీలో గెలుపొందిన వారికి. మొదటి బహుమతి రూ. 21116, రెండవ బహుమతి రూ.11116, మూడవ బహుమతి రూ.6116, దాతలు అందజేయగలరని ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు.19న ఉదయం స్వామివారి గోదావరి స్నానం, పచ్చని పందిరి, ప్రత్యేక పూజలు. సాయంత్రం ఎడ్లబండ్ల శోభయాత్ర. సాయంత్రం ఒగ్గు కథ కాలక్షేపం.20న ప్రత్యేక పూజలు, శ్రీ గుండుమలన్న స్వామి,వారి పట్నాలు బోనాలు.మధ్యాహ్నం మహా అన్నప్రాసన.సాయంత్రం,అగ్ని గుండాల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగును. ఈ సందర్భంగా మండలంలోని భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొని,స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని.ఆలయ కమిటీ అధ్యక్షులు ఉస్కెమల్ల లచ్చయ్య ,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు తెలిపారు.



# బిసి హాస్టల్ స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలి

## గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం డిమాండ్

**శేరిలింగంపల్లి, మార్చ్ 17 (ప్రజా తీర్పు)**

గోపినగర్ లోని శేరిలింగంపల్లి మండల బిసి బాలుర వసతి గృహం స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలని గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్, శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ మహిపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, రంగారెడ్డి జిల్లా బిసి డెవలప్మెంట్ అధికారి డిప్యూటీ డైరెక్టర్ కేశురాంలతో పాటు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లకు వినతి పత్రాలు అందజేశారు. వసతి గృహం ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్న ప్రహరి నిర్మాణం చేపట్టడం లేదని సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహానికి రక్షణ లేకపోవడంతో ప్రాంగణం కబ్జాలకు గురవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బాలుర వసతి గృహం స్థలాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ బస్తీల వాసులు పాల్గొన్నారు

# తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 17.**

తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రంజాన్ తోఫా ఇవ్వడం లేదు అని విమర్శించారు. ఈ ఏడాది కేవలం పరిమితంగా అందించే ప్రయత్నం చేసి, లబ్ధి పొందాలని ప్రభుత్వం భావిస్తుంది. ప్రభుత్వం నిర్ణయంతో మైనార్టీ వర్గాలు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. గత బిఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ప్రతి ఏడాది తోఫా ఇచ్చిన ఘనత కేసీఆర్ గారిదే. హిందువు మహిళలకు బతుకమ్మ చీరెలు, ముస్లిం లకు తోఫా, క్రిస్టియన్ లకు క్రిస్మస్ కనుక అందించి ఆచారంగా మార్చిన ఘనత కేసీఆర్ గారిది. జగిత్యాల నియోజకవర్గం లో గత పాలన లో 4000 తోఫా లు ఇస్తే, ప్రస్తుతం 1200 తోఫా లతో సరిపెట్టే కుట్ర చేస్తుంది. రంజాన్ మాసం అయిపోయే సమయం కూడా వస్తుంది, మరి ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు...? మొక్కు బడీగా బహుమతులు ఇచ్చి, మైనార్టీ వర్గాన్ని అక్కర్శించే ప్రయత్నం చేస్తుంది. అధికారం లోకి వస్తే పేద ముస్లిం లకు అందరికి తోఫ అందిస్తామని ఇచ్చిన హామీ ఏమైంది? గతంలో ఆడబిడ్డ పెళ్ళికి కల్యాణలక్ష్మి కింద 1,16,000/- రూ అందించిన ఘనాత కేసీఆర్ కే దక్కిందాన్నారు. ఇమామ్,మోజోన్లకు జీతాలు ఇచ్చింది మొట్టమొదటి సీఎం కేసీఆర్ గారే విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని కేసిఆర్ రాష్ట్రవ్యాప్తంగా 204 మైనార్టీ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి నమాజుతో పాటు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్య బోధనను అందించారు. ఇందులో ఒక్కొక్క విద్యార్థికి లక్ష రూపాయల చొప్పున ఖర్చు చేయడం జరిగిందన్నారు.




# రోడ్డు ప్రమాద బాధితుడికి అండగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్

**జమ్మికుంట, మార్చి 17 ప్రజాతీర్పు**

జమ్మికుంట పట్టణ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన బిట్ల కిరణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ప్రస్తుతం హన్మకొండలోని ఏకశిల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మంగళవారం ఆసుపత్రికి వెళ్లి కిరణ్‌ను పరామర్శించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కిరణ్ ఆరోగ్య పరిస్థితిని చైర్మన్ స్వయంగా వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని, కిరణ్ త్వరగా కోలుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు.కిరణ్ కుటుంబ పరిస్థితిని గమనించిన చైర్మన్ మానవత్వంతో స్పందించి, తక్షణ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం కిరణ్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ.. "కిరణ్‌కు ఏమీ కాదు, ధైర్యంగా ఉండండి. త్వరలోనే తను పూర్తి ఆరోగ్యంతో కోలుకుని మనందరి మధ్యకు వస్తాడు" అని వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు.

# రికార్డు స్థాయిలో అంగండి వేలం... రూపాయలు 55.35లక్షలు..

**జమ్మికుంట మార్చి 17 ప్రజాతీర్పు**



జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మెన్ మొలుగు ప్రశాంత్, కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ అంగడి వేలం పాట 55లక్షల 35వేలకు పరకాల గ్రామానికి చెందిన పోరండ్ల రమేష్ దక్కించుకున్నాడు. గతంలో (2025-26) 40లక్షల 61వేలకు ఇదే పోరండ్ల రమేష్ దక్కించుకోగా, నేడు నిర్వహించిన వేలం పాటలో పోటాపోటీగా వేలం పాట పాడి పోరండ్ల రమేష్ 55లక్షల 35వేలకు దక్కించుకున్నట్లు మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్, కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్ ఐ భాస్కర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# విశ్వకర్మ లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చ్ 17**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకంలో భాగంగా ట్రైనింగ్ పూర్తయిన వారికి మంగళవారం కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నగునూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి టూల్ కిట్స్ భాగంగా లబ్దిదారులకు 15 వేల రూపాయల కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా దేశంలోని లక్షలాది మంది లబ్ధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. 18 రకాల కుల వృత్తుల వారికి శిక్షణతో పాటు సర్టిఫికెట్ ,మూడు లక్షల వరకు రుణ సదుపాయం, టూల్ కిట్స్ ను ఈ పథకం ద్వారా పొందవచ్చున్నారు. విశ్వకర్మ యోజన స్కీం ఎంతో సత్ఫలితాలను ఇస్తుందని , ఎంతో మందికి ఈ పథకం అండగా నిలిచి ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. కులవృత్తుల ప్రోత్సాహం కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అందిస్తున్న విశ్వకర్మ యోజన స్కీంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కులవృత్తులు నిలదుక్కుకోవడానికి విశ్వకర్మ యోజన ద్వారా చేయూతనందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, కరీంనగర్లో స్కీం అమలు కోసం కృషి చేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు మాడ వెంకటరెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి కొమురయ్య గ్రామ సర్పంచ్ సాయల్ల శ్రావణి మహేందర్ జిల్లా నాయకులు కొత్తకొండ దీపక్ తేజ మైనారిటీ మోర్చా అధ్యక్షులు అఫ్రోజ్ బూత్ అధ్యక్షులు ఆవుల రాజు వరి అజయ్ సాయిల్ల వినయ్ బీజేపీ నాయకులు దావు సంతోష్ మోహన్ రెడ్డి హరికృష్ణారెడ్డి శ్రీనివాస్ హరీష్ వెంకటేష్ సచిన్ సంజయ్ వేణు మదన్ కుమార్ వెంకటేష్ గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.





# జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ లో భాగంగా రైతులకు కిట్స్ పంపిణీ

**(వి, వెంకటేష్, ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 17**

జాతీయ ప్రకృతి వ్యవసాయా మిషన్ లో భాగంగా రైతులకు కిట్స్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కింద ఎంపిక చేయబడిన 125 మంది రైతులకు ప్రోత్సాహశీ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ రైతు వేదిక నందు వ్యవసాయ శాఖ అధికారులు కిట్స్ పంపిణి చేసారు.ఏడిఏ, రాజానరేందర్ రైతులకు పెన్,నోట్ బుక్, క్యాప్ , క్లోత్, బ్యాగ్ క్యాలెండరు, కలిగిన కిట్ లను అందజేశారు.కిట్లు పొందిన రైతులందరు తప్పకుండ సహజ వ్యవసాయం చెయ్యాలని, రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా వ్యవసాయం చెయ్యాలని సూచించారు. ఎంపిక కాబడిన 125 మంది రైతులు ఏ,ఈ,ఓ, లు, ఏవో ల సలహాలు సూచనలు తీసుకుంటు సహజ వ్యవసాయ చెయ్యాలని తెలిపారు. వ్యవసాయం అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ ఎంపిక కాబడిన రైతులకు వారి భూసారా పరీక్ష ఫలితలా కార్డు లను అందజేశారు. అనంతరం అందరికి నేలలలో సేంద్రియా కర్భన శతమానం తక్కువ గా ఉందని, కంపోస్ట్, పశువుల ఎరువులు కచ్చితంగా వాడుకోవాలని సూచించారు. ఏ ఈ ఓ, సిహెచ్,తిరుపతి సేంద్రియా సాగు విధానాలను, జీవామృతం, అజ్ఞాస్త్రం తయారీ విధానాన్ని వివరించారు. క్రిషి సఖి అరుణ, క్రిషి సఖి భాగ్య లు మాట్లాడుతూ గ్రామంలో లోని రైతులకు సేంద్రియా సాగు, ప్రకృతి సాగు లో తమ వంతు సహాయం చేస్తామని రైతులకు తెలిపారు. హాజరు అయిన రైతులందరు సహజ వ్యవసాయం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.



# భాగస్వామ్యం చాలా కీలకం

**పాపన్నపేట /మెదక్, మర్చి 17 (ప్రజా తీర్పు ):**

దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యం చాలా కీలకమని మై భారత్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. కేంద్ర క్రీడా, యువజన మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా మై భారత్ పేరిట పలు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్రీడా కిట్లు అందజేస్తుంది. ఈ నేపథ్యంలో మంగళవారం పాపన్నపేట మండలం తరుపున పాపన్నపేటకు చెందిన యువసేనా యూత్ అసోసియేషన్ ఎంపిక కాగా వారికి కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలపై యువతలో ఆసక్తి పెంచేందుకు ఈ ఏడాది మెదక్ జిల్లాకు సంబంధించి 35 క్రీడా కిట్లు మంజూరు అయ్యాయన్నారు. సామాజిక సేవలు, క్రీడా సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేసే సంఘాలకు తొలి ప్రాధాన్యం ఇస్తారని, మై భారత్ - ద్వారా క్రీడా కిట్లు పొందాలంటే 18-29 ఏళ్ల లోపు ఉన్న యువత అర్హులని పేర్కొన్నారు.



# పుల్లూరులో మెగా హెల్త్ క్యాంప్

**సిద్దిపేట మార్చి 17 (ప్రజాతీర్పు ప్రతినిధి )**

సిద్దిపేట మండలములోని పుల్లూరు గ్రామంలో మార్చు 17న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు డాక్టర్ రాజేందర్ తెలిపారు. వివిధ వైద్య నిపుణులు వచ్చినట్లు తెలిపారు గ్రామ ప్రజలతోపాటు చుట్టుప్రక్కల గ్రామాల నుండి వైద్య పరీక్షలకు కోసం ప్రజలు వచ్చారు, వివిధ రకాలైన వ్యాధిగ్రస్తులకు, పిల్లల వైద్య నిపుణులు, స్త్రీల సంబంధిత వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, దంత వైద్య నిపుణులు, ఎముకల వైద్య నిపుణులు, జనరల్ సర్జన్, వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. రక్త పరీక్ష, చేసి వారికి తగిన మందులను ఇచ్చినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో మొదటగా గ్రామ సర్పంచ్ కుంచం లతా వెంకట్ యాదవ్, పరీక్షించుకున్నట్లు , తెలిపారు, ఇందులో భాగంగా జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ధనరాజ్ .మరియు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వినోద్ బాబ్జి ఆకస్మికంగా తనిఖీ చేశారు రోగులతో ముచ్చటించి వారి యొక్క ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో. పి హెచ్ సి. సిబ్బంది. ఎన్ లక్ష్మి (సిహెచ్ఓ) ప్రభలత. (పి హెచ్ ఎన్). శాంత కుమారి (హెచ్ ఎస్) కనుకచంద్రం (ఎల్ టి). (ఎం ఎల్ హెచ్ పి ఎస్) ఏ ఎన్ (ఎం ఎస్). గ్రామ వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# సందర్శకులను ఆకట్టుకుంటున్న గాంధీ శిల్ప బజార్ మరియు నృత్య ప్రదర్శన

**శేరిలింగంపల్లి, మార్చి 17 (ప్రజాతీర్పు )**

శిల్పారామం మాదాపూర్ లో నిర్వహిస్తున్న గాంధీ శిల్ప బజార్ హస్తకళా ఉత్సవం ని డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్ , మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారి సంయుక్త నిర్వహణ లో మార్చ్ 21ర వరకు సందర్శకులకు అందుబాటులో నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు. భారతదేశం లోని వివిధ రాష్ట్రాల నుండి హస్తకళాకారులు విచ్చేశారు . సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మంగళవారం నాడు భాగానాగ్ శ్రీ బాలాజీ శిశయ్ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మూషిక వాహన, బ్రహ్మాంజలి, రామాయణ శబ్దం, ఝుమ్ ఝుమ్ తనను, లింగాష్టకం, భావములోన, అలరులు కురియగా, కృష్ణ దరువు, నర్తన గణపతిమ్, దుర్గాష్టకం, మరకత మణిమయ , ఆనంద తాండవం, శివ తాండవస్తోత్రం, దశావతార శబ్దం అంశాలను నిహారిక, దివ్య, మధులిక, లౌక్య, ఐర, కావ్య, హాస్య, ధన్వి, చార్విని, ఈశిత, లతికా, కైవ, వర్షిణి, వైష్ణవి, ఉత్పల, దీప్త మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## 'బిడ్డను దత్తత తీసుకున్న మహిళకూ ప్రసూతి సెలవు'

దత్తత బిడ్డ కన్నబిడ్డకు ఏమాత్రం భిన్నం కాదని సుప్రీంకోర్టు మంగళవారం స్పష్టం చేసింది. మూడు నెలల కంటే పెద్ద వయసున్న బిడ్డను దత్తత తీసుకున్న మహిళకు ప్రసూతి సెలవును నిరాకరించరాదని తీర్పు చెప్పింది. ప్రసూతి రక్షణ ప్రాథమిక మానవ హక్కని, కుటుంబాన్ని ఏర్పరుచుకోవడానికి జీవ సంబంధం లేని మార్గాలు కూడా అంతే చట్టబద్ధమైనవని కోర్టు స్పష్టం చేసింది. మూడు నెలల కంటే తక్కువ వయసున్న బిడ్డను చట్టబద్ధంగా దత్తత తీసుకున్న మహిళ లేదా తాను కన్న బిడ్డను దత్తత ఇచ్చిన తల్లి బిడ్డను దత్తత ఇచ్చిన రోజు నుంచి 12 వారాల పాటు ప్రసూతి సెలవులకు అర్హులన్న సామాజిక భద్రతా కోడ్‌కు చెందిన సెక్షన్ 60(4) రాజ్యాంగ విరుద్ధమని కోర్టు స్పష్టం చేసింది.

# ఉచిత మంచినీటి సరఫరా కోసం ఒక రోజు దీక్ష

**పటాన్ చేరు మార్చి 17 (ప్రజాతీర్పు ప్రతినిధి )**

కాలుష్య ప్రాంతమైన బొల్లారంలో ఉచితంగా మంచినీటి సరఫరా చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి ఒకరోజు దీక్షను మంగళవారం పాత పంచాయతీ కార్యాలయం ఎదుట చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య బారిన పడి, భూగర్భ జలాలు సైతం కాలుష్య కారకాలుగా మారాయని, కాలుష్య ప్రభావం ప్రాంతాలలో ఉచితంగా తాగునీటిని అందించాలని సుప్రీంకోర్టు ఆర్డర్ ఇచ్చిందని దాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. మంగళవారం సాయంత్రం సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు సి. గోదావరి అంజిరెడ్డి హాజరై నిమ్మకాయ నీరు అందచేసి ఒకరోజు దీక్షను విరమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు టీ. రవీందర్ రెడ్డి,సంగారెడ్డి జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, సీనియర్ నాయకులు రాఘవేంద్ర రెడ్డి, శ్రీకాంత్ చారి,సమ్మయ్య, శివ, దిలీప్ కుమార్,అరుణ్, కిషోర్ చారి, విష్ణు చారి, లక్ష్మీదేవి, సంతోష్, యశ్వంత్, సురేష్, ధనుంజయ్, ప్రధాన కార్యదర్శి అఖిల్ కుమార్, మోహిత్,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉగాది పర్వదిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చేరు మార్చి 17 (ప్రజాతీర్పు ప్రతినిధి )**

తెలుగు ప్రజల నూతన సంవత్సర ఆరంభం, తొలి పండుగ ఉగాది పర్వదినం పురస్కరించుకొని మార్చి 19వ తేదీన. పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ హనుమాన్ దేవాలయంలో ఉగాది పర్వదిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఉగాది పర్వదినం సందర్భంగా పటాన్చెరువు పట్టణంలోని చైతన్య నగర్ హనుమాన్ దేవాలయంలో గ్రామపుర ప్రముఖుల సమక్షంలో ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 6 గంటలకు హనుమాన్ దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, కుంకుమ, సింధూర అర్చనం, నూతన వస్త్రాలంకరణ వేడుకలు నిర్వహించడంతోపాటు.. సాయంత్రం ఐదు గంటలకు శ్రీ పరాభవ నామ సంవత్సర



పంచాంగ పట్టణం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని ప్రజలందరూ భారీ సంఖ్యలో హాజరై పర్వదిన వేడుకలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు బాయికాడి విజయ్ కుమార్, సభ్యులు వంగారి అశోక్, చంద్రశేఖర్, గోలి మల్లేష్, మల్లేష్ యాదవ్, గుండమల్ల రాజు, రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యం - మెరుగైన వైద్య సేవలు అందించాలి

**పాపన్నపేట /మెదక్, మర్చి 17 (ప్రజా తీర్పు ):**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాపన్నపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లా వైద్య స్క్రీనింగ్ శిబిరం -- సమగ్ర నివేదిక గురించి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ. జిల్లాలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వైద్య స్క్రీనింగ్ జిల్లాలోని అన్ని ుాఎజలు మరియు సబ్ సెంటర్లలో ఈ శిబిరాలు నిర్వహించబడినవని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని 157 సబ్ సెంటర్లు మరియు 19 ుాఎజలలో స్క్రీనింగ్ కార్యక్రమం జరగగాఈ శిబిరాలలో మొత్తం 1307 మంది హైపర్టెన్షన్ (బీపీ పరీక్ష) ,డయాబెటిస్ (రాండమ్ బ్లడ్ షుగర్ పరీక్ష)క్యాన్సర్ స్క్రీనింగ్ (మౌఖిక మరియు స్తన క్యాన్సర్) హీమోగ్లోబిన్ పరీక్ష తదుపరి పరీక్షల కోసం 313రక్త నమూనాలు సేకరించబడిందన్నారు..ఈ రక్త నమూనాలను టి-హబ్ నమూనా రవాణా వ్యవస్థ ద్వారా టి-డయాగ్నస్టిక్స్ ప్రయోగశాలలకు పంపబడినవని వివరించారు.. అక్కడ నిర్వహించే పరీక్షల జదీూ (కంప్లీట్ బ్లడ్ పిక్చర్) ఎపాూ1జ(లిపిడ్ ప్రొఫైల్)ాఖీ (లివర్ ఫంక్షన్ టెస్టులు) =ఖీ (రెనల్ ఫంక్షన్ టెస్టులు)అవసరమైన ఇతర ప్రయోగశాల పరీక్షలుస్క్రీనింగ్ సమయంలో గుర్తించిన అనుమానాస్పద కేసులను తదుపరి పరీక్షలు మరియు చికిత్స కోసం తగిన ఆరోగ్య కేంద్రాలకు రిఫర్ చేయడం జరిగిందన్నారు ప్రజలకు మెరుగైన సమర్థవంతమైన ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. . ప్రజలు తమ ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. వైద్య స్క్రీనింగ్ శిబిరం ద్వారా వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సలహాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో హరిప్రసాద్, , మెడికల్ ఆఫీసర్ అన్వర్, సిహెచ్ఓ చందర్, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వృద్ధ రైతు ఆత్మహత్య

**రామడుగు, మార్చి 17 (ప్రజాతీర్పు ప్రతినిధి):**



రుణభారం, పంటల వైఫల్యం భరించలేక ఓ వృద్ధ రైతు ఆత్మహత్యకు పాల్పడిన విషాద సంఘటన రామడుగు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి గ్రామానికి చెందిన చెక్కల అంజయ్య (65) గత కొంతకాలంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. వ్యవసాయం సరిగా సాగకపోవడం, పెట్టుబడులు పెరగడం, ఉన్న అప్పులు తీరే మార్గం లేకపోవడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాడు. ఇదిలా ఉండగా, మనుమరాలి వివాహం కోసం తీసుకున్న అప్పులు, ఇటీవల జరిగిన ప్రమాదం కారణంగా వచ్చిన ఖర్చులు కూడా భారంగా మారాయి. అంతేకాక కౌలుకు తీసుకున్న మామిడి తోటకు పంట ఆశించిన విధంగా రాకపోవడం ఆయనను మరింత కుంగదీసింది. ఈ నేపథ్యంలో జీవితం పట్ల విరక్తి చెందిన అంజయ్య మార్చి 16వ తేదీన విషపదార్థం సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే అపస్మారక స్థితిలో ఉన్న ఆయనను ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున 1 గంట సమయంలో మృతి చెందారు. మృతుని భార్య మణెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై కోదాటి రాజు తెలిపారు.



## ఆయిల్ పామ్ పంటతో అధిక లాభాలు: కలెక్టర్ ప్రతిమా సింగ్

**పాపన్నపేట /మెదక్, మర్చి 17 (ప్రజా తీర్పు ):**

మెదక్ జిల్లా రైతులకు ఆయిల్ పామ్ పంట లాభదాయకమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. మంగళవారం పాపన్నపేట మండలం గాంధారిపల్లి గ్రామంలో సాగు చేస్తున్న ఆయిల్ పామ్ పంటలను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్, పంట సాగు విధానం, దిగుబడి పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తే ఆయిల్ పామ్ ద్వారా అధిక లాభాలు సాధ్యమని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సిడీలను రైతులు వినియోగించుకోవాలని ఆమె అన్నారు. జిల్లాలో 2,500 ఎకరాల లక్ష్యానికి గాను ఇప్పటికే 2,000 ఎకరాల్లో సాగు జరుగుతోందని తెలిపారు.అలాగే ఆయిల్ పామ్ సాగు పరిశీలన కోసం ఈ నెల 20, 21, 22 తేదీలలో సిద్దిపేట జిల్లాకు 70 బస్సుల్లో మెదక్ రైతులను పంపిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై భర్త హత్యాయత్నం

**కుమారస్వామి, ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మార్చి 17**




జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని ఐదవ వార్డుకు చెందిన భార్యపై భర్త పెట్రోలు పోసి అత్యాయంత్నానికి పాల్పడ్డాడు ధర్మపురి ఎస్సై మహేష్ వివరాల ప్రకారం పట్టణానికి చెందిన బడుగు నవీన్ ధర్మపురి మండలం తుమ్మనాల గ్రామానికి చెందిన మసీదు రమ్య గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు తరచూ గొడవలు రావడంతో పంచాయతీ పెద్ద మనుషుల మధ్య పలుమార్లు పంచాయతీ చేసి నవీన్ ఇంటికి పంపించారు కాగా ఐదు నెలల క్రితం మళ్లీ గొడవపడి రమ్య అప్పటినుండి తన తల్లి తండ్రులతో కలిసి ఉంటుంది సోమవారం రోజు రాత్రి నవీన్ తన భార్య దగ్గరికి వెళ్లి వెంట తెచ్చుకున్న పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు సమీపంలో ఉన్న రమ్య తల్లిదండ్రులు వెనువెంటనే మంటలు ఆర్పి 108 సహాయంతో జగిత్యాల ఆస్పత్రికి తరలించారు బాధితురాలు తల్లి రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుడిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు



## గుండ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**పటాన్ చేరు మార్చి 17 (ప్రజాతీర్పు ప్రతినిధి )**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బొల్లారం డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ లో కాంగ్రెస్ సీనియర్ నేత గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మమతా హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఈ ఉచిత శిబిర కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్ డాక్టర్ రాధిక, ఆప్తమాలజీ డాక్టర్ గాయత్రి ఆర్థోపెడిక్స్ డాక్టర్ మానస గైనకాలజీ, డాక్టర్ సంగీత న్యూరాలజీ వైద్య సేవలు అందించారు.అలాగే రోగులకు అవసరమైన పరీక్షలు, వైద్య సలహాలు, మందులు కూడా ఉచితంగా అందించారు. అవసరమైతే మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రి రిపర్ చేసే సదుపాయం కూడా ఉందన్నారు .ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వైద్య సేవలు వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో మమతా హాస్పిటల్ క్యాంపు మేనేజర్ ఆంజనేయులు గౌడ్, మమతా హాస్పిటల్ మానస రెడ్డి,మీడియా ప్రతినిధులు కృష్ణ,రవీందర్ రెడ్డి,హాస్పిటల్ వైద్య సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## ఖాజిపల్లి ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చేరు మార్చి 17 (ప్రజాతీర్పు ప్రతినిధి )**

గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని ఖాజిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం, జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ప్రజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డ పోతారం మున్సిపల్ చైర్మన్ గద్దె సుష్మా, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, అమీన్పూర్ మాజీ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగా రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు బాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, నరసింహ, గ్రామ పుర ప్రముఖులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి పర్యటనలో పొరపాట్లకు తావు లేకుండా విధులు నిర్వహించాలి - అధికారులకు ఆదేశాలు

**సిద్దిపేట మర్చి 17 (ప్రజా తీర్పు)**

మంగళవారం జిల్లా కలెక్టర్ కె. హేమావతి రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, విజయ ఎండి చంద్రశేఖర్ రెడ్డి లతో కలిసి నంగునూరు మండలం నర్మెట్టలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించి 22వ తేదీన ముఖ్యమంత్రి ఫ్యాక్టరీ ప్రారంభించడానికి అవసరమైన హెలిప్యాడ్ ఏర్పాటు, బహిరంగ సభ స్టేజ్ ఏర్పాటు, రైతు మేళాకు స్టాళ్ల ఏర్పాటు, ఫ్యాక్టరీ ప్రారంభానికి ఫ్యాక్టరీలో చేస్తున్న ఏర్పాట్లు తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి చిన్న పొరపాట్లకు తావివ్వకుండా వివిధ శాఖలకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. హెలిపాడ్ ఏర్పాటు, బహిరంగ సభ, ఫ్యాక్టరీ ప్రారంభం, స్టాళ్లు, శిలాఫలకం ఆవిష్కరణ తదతర అన్ని కార్యక్రమాలు ప్రోటోకాల్ ప్రకారం ఉండాలని, అదేవిధంగా ఈ కార్యక్రమానికి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలని, అధికారులు సూచించిన విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలనీ అన్నారు. వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులందరికీ ఉపయోగపడే గొప్ప కార్యక్రమం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవమని అన్నారు. ఫ్యాక్టరీ ప్రారంభంతోపాటు రైతు మేళాకు వచ్చే వేలాదిమంది రైతులు ఆయిల్ ఫామ్ తోటల పెంపకం పొందే ప్రయోజనాలను, వ్యవసాయ యాంత్రికరణ, పాడి పరిశ్రమ, పశువుల పెంపకం వలన కలిగే ప్రయోజనాలను ప్రత్యక్షంగా చూసే అవకాశం ఉన్నందున సంబంధిత అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్, వ్యవసాయ, ఆర్టికల్చర్, ఆర్ అండ్ బీ, పోలీస్, ఆయిల్ఫ్ ఫెడ్, సంబంధిత ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు

**(వై యాదగిరి మహేశ్వరం ప్రజా తీర్పు రిపోర్టర్). మార్చి.17**



మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి. సర్కిల్17 పరిధి. జల్ పల్లి గ్రామంలో పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రమజాన్ పండుగ సమాజంలో ఐక్యత, సౌహార్దత, సహనం, సేవా భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసి సోదరభావంతో జీవించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం అక్కడి ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని, వారికి రమజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి డివిజన్ కు సంబంధించిన నాయకులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో గ్యాస్ సెగ వీధిన పడుతున్న చిరు వ్యాపారులు..!

- అమాంతం పెరిగిన ధరలు..
- దొరకని కమర్షియల్ గ్యాస్..
- డొమెస్టిక్ వాడితే అధికారుల దాడులు

**జమ్మికుంట, మార్చి 17 ప్రజాతీర్పు**

పశ్చిమాసియాలో ఇరాన్-ఇరాక్ మధ్య కొనసాగుతున్న యుద్ధ జ్వాలలు జమ్మికుంట పట్టణంలోని హోటల్, టిఫిన్ సెంటర్ల నిర్వాహకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఏర్పడిన గ్యాస్ సంక్షోభం కారణంగా అటు ధరల పెరుగుదల, ఇటు అధికారుల తనిఖీలతో వ్యాపారం చేయలేక పట్టణంలోని పలు టిఫిన్ సెంటర్లు, హోటళ్లు మూతపడుతున్నాయి. గత్యంతరం లేని స్థితిలో యజమానులు తమ షాపులకు తాళాలు వేసుకున్నారు.యుద్ధం కారణంగా గ్యాస్ సరఫరా గొలుసు దెబ్బతినడంతో మార్కెట్లో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రంగా ఉంది. ఉన్న కొద్దిపాటి స్టాక్ కూడా బ్లాక్ మార్కెట్కు తరలుతుండటంతో సామాన్య వ్యాపారికి కమర్షియల్ గ్యాస్ అందనంత దూరమైంది. మరోవైపు, డొమెస్టిక్ గ్యాస్ ధరలు కూడా అమాంతం పెరగడం వ్యాపారుల నడ్డి విరుస్తోంది.



### అధికారుల తనిఖీలతో భయం భయం

కమర్షియల్ గ్యాస్ దొరకక, వ్యాపారం ఆగకూడదనే ఉద్దేశంతో కొందరు వ్యాపారులు డొమెస్టిక్ గ్యాస్ను ఆశ్రయిస్తుంటే, సంబంధిత శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ సిలిండర్లను సీజ్ చేస్తున్నారు. "కమర్షియల్ గ్యాస్ సరఫరా చేయరు.. డొమెస్టిక్ గ్యాస్ వాడనివ్వరు.. మరి మేము వ్యాపారం ఎలా చేయాలి?" అని జమ్మికుంట హోటల్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ జరిమానాలు కట్టలేక, గ్యాస్ కొరతను భరించలేక పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఉన్న టిఫిన్ సెంటర్లు ఇప్పటికే మూతపడ్డాయి.



# హిందూ సమ్మేళన నిర్వహణకు కమిటీ ఏర్పాటు

( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చ్ 17

సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ లో హిందూ సమ్మేళనం నిర్వహించడానికి కమిటీని ఏర్పాటు చేశారు. శ్రీ యజ్ఞవరాహస్వామి " హిందూ సమ్మేలన సమితిగా" ఈ కమిటీకి నామకరణం చేశారు. పుర ప్రముఖులు చందాసుధాకర్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. కమిటీకి అధ్యక్షులుగా చొల్లేటి రమేష్ , కార్యదర్శి గాబూట్ల పవన్ కుమార్ కోశాధికారిగా గంద్ర సత్యనారాయణ మహిళా ప్రముఖులుగా బండపల్లి ఉదయ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విభాగ్ సహవ్యవస్థాప్రముఖ్ దావులూరి మురళీధర్ మాట్లాడుతూ హిందూ సమ్మేళన ఆవశ్యకత, ఎందుకు నిర్వహించుకోవాలనే విషయంపైన అవగాహన కల్పించారు. చొల్లేటి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బస్తీ ప్రముఖ్ కూనాడి రాంరెడ్డి మండల కార్యవాహ మాదాసు విక్రమ్ మండల వ్యవస్థాప్రముఖ్ తాడెంఐలయ్య శాఖా కార్యవాహ ఎం లక్ష్మీనారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# గణేష్‌నగర్ ఆర్యవైశ్య సేవా సమితి నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షుడిగా పోకల రాజేశం, ప్రధాన కార్యదర్శిగా దొడ్డ రాజేందర్

సిద్దిపేట మర్చి 17 (ప్రజా తీర్పు ప్రతినిధి, )

సిద్దిపేట పట్టణం లో గణేష్ నగర్ లో ఆర్య వైశ్య సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించడం జరిగింది,అధ్యక్షులు గా పోకల రాజేశం ప్రధాన కార్యదర్శి గా దొడ్డ రాజేందర్ ఆర్థిక కార్యదర్శి గా కూర శేషు కుమార్ లు గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, అనంతరం, సభ్యులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పోకల రాజేశం మాట్లాడుతూ గత 13సంవత్సరాలు ఈ సమితి కి నేను ఎనలేని సేవలు చేసి అందరికి అందుబాటులో ఉంటూ వారి చూచనలు పాటిస్తూ సమితి ని ముందుకు నడుపుతూ గణేష్ నగర్ ఆర్య వైశ్య సమాజం ను రాష్ట్ర స్థాయిలో ఉండే విధంగా చేశాను కావున మా సేవా సమితి వారు నన్ను తిరిగి అధ్యక్షులుగా ఎండుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది అని హర్ష వ్యక్తం చేశారు. గణేష్ నగర్ ఆర్యవైశ్య సేవా సమితి 122కుటుంబల సభ్యత్వం కలిగి ఉంది. రాబోయే రోజుల్లో మరింత సభ్యత్వం పెంచ్చి అభివృద్ధికి తో డుపాడుతా. గత 13సంవత్సరాలనుండి వివిధ సేవా కార్యక్రమం లు నిర్వహించడం జరిగింది. ఇకనుండి నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ము లోనే పేరు ప్రతిష్ట లు వచ్చేలా చేస్తాము అన్ని అన్నారు.ఈ కార్యక్రమం లో కమ్మిటి సభ్యులు పాలుగోన్నారు,,

# రేకుర్తి కంటి వైద్యశాల సందర్శించిన ఐడిబిఐ అధికారులు

( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చ్ 17



రేకుర్తిలోని లయన్ డాక్టర్ భాస్కర్ మాడేకర్ ఉదార కంటి వైద్యశాలను ఐడిబిఐ బ్యాంక్ అధికారులు మొహమ్మద్ అన్వర్ హుస్సేన్, సీఎస్సార్ మేనేజర్ టీమ్ మంగళవారం ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులను, అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య సౌకర్యాలను, యంత్రాలను పరిశీలించారు. తమ బ్యాంక్ సీఎస్సార్ గ్రాంట్ నుండి మంజూరు చేసిన 74.08 లక్షల రూపాయలను ఆసుపత్రి అభివృద్ధి కోసం మంజూరు చేశారు. ఈ నిధుల వినియోగశీ, కల్పించిన సౌకర్యాల గురించి పరిశీలించేందుకు బొంబాయి ప్రధాన కార్యాలయం నుండి అధికారుల బృందం వచ్చి ఆసుపత్రి సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్ లో రేకుర్తి కంటి ఆసుపత్రి అభివృధికి మరింత సహకరిస్తామని హామీ ఇచ్చారు. సీఎస్సార్ గ్రాంట్ ద్వారావిద్య, వైద్యశీ గురించి సహకరిస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి ట్రస్టు సభ్యులు కోల అన్నా రెడ్డి పాల్గొన్నారు.

# నగరంలో బిజెపి హోర్డింగ్లు , ఫ్లెక్సీలు

( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చ్ 17



నగరంలో బిజెపి నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని మున్సిపాలిటీ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా, ఎటువంటి రుసుము చెల్లించకుండా ఇష్టారాజ్యంగా హోర్డింగ్ లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు ఆరోపించారు. వీటిపై చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరత్తినట్లుగా వ్యవరిస్తున్నారని పైడిపల్లి రాజు ఒక ప్రకటన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు పూర్తిగా నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని, ప్రజలకు నిబంధనలు చెప్పాల్సిన నేతలే నీతి తప్పుతున్నారని ఇది ఏ మాత్రం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. నగరానికి వేలాది మంది ప్రజలు ప్రతిరోజు చూడడానికి వస్తుంటారని కరీంనగర్ ముఖద్వారాలను చూడాల్సిన ప్రజలకు బిజెపి నేతల ముఖాలు కనబడుతున్నాయని, కరీంనగర్ ఖ్యాతిని కనబడకుండా చేస్తున్న వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.గత పాలన కన్నా మా పాలనలో మార్పు చూపిస్తామని చెప్పిన బీజేపీ నేతలు అడ్డదారి తొక్కుతున్నారని ఆయన ఆరోపించారు. సభ ముగిసి మూడు రోజులైనా ఇప్పటికీ ఫ్లెక్సీలు, హోర్డింగ్ లు అలాగే ఉన్నాయనే విషయం అధికారులకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. వీటిని వెంటనే తొలగించాలని లేనిపక్షంలో మున్సిపల్ అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని పైడిపల్లిరాజు హెచ్చరించారు.

# నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో ప్రమాదాలు - జాగ్రత్తగా వాహనాలు నడపాలి

- ఒక్కరి నిర్లక్ష్యం కుటుంబాన్ని రోడ్డున పడేస్తుంది
- ప్రతి మూడు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదంలో మృతి
- నిర్లక్ష్యం, అతివేగం, మద్యం డ్రైవింగ్ ప్రమాదాలకు ప్రధాన కారణాలు
- జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్




మెదక్, మర్చి 17 (ప్రజా తీర్పు):

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ూతీతీఅజవ ూశ్రీఅజవ" కార్యక్రమంలో భాగంగా మంగళవారం శంకరంపేట్-ఆర్ మండలంలోని ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న శాతం ఎక్కువగా ఉందని, హెల్మెట్ ధరించకపోవడం వల్ల మరణాలు అధికంగా నమోదవుతున్నాయని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని స్పష్టం చేశారు. ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని, ఒక్కరి నిర్లక్ష్యం వల్ల కుటుంబం ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. "ప్రమాదం ముందస్తుగా చెప్పి రాదు" అనే విషయాన్ని గుర్తుంచుకుని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. జిల్లాలో గత సంవత్సరం చేపట్టిన వాహన తనిఖీల ద్వారా సుమారు 69 రోడ్డు ప్రమాద మరణాలను నివారించగలిగామని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను కఠినంగా అమలు చేయడం వల్ల ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ప్రతి మూడు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరి ప్రాణ భద్రత కోసం ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలను ఉదాహరణలుగా వివరించి సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, సీఐ లు వెంకట రాజా గౌడ్, రాజశేఖర్ రెడ్డి, ఎసై నారాయణ గౌడ్, ఎంఎస్ఎన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రూ.18,000/-ల ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి

- ఇతర సమస్యల పరిష్కారం కోసం చీఎవీకు సరిపడా నిధులు కేటాయించాలి.
- జిల్లా జాయింట్ కలెక్టర్ నగేశ్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది
- CITU జిల్లా కోశాధికారి కే. నర్సమ్మ

మెదక్, మర్చి 17 ( ప్రజా తీర్పు):

ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా కోశాధికారి కే. నర్సమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాల నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారు. వీరంతా మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికులున్నారు. నేటికి వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం గ్యారెంటీ ఫిక్సిడ్ వేతనం కూడా ఇప్పటివరకు నిర్ణయం చేయలేదు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు 15 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది. అనంతరం వచ్చిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటింది. ఈ కాలంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది. అయినా నేటికి వేతనాలు పెంచలేదు. 50 లక్షల ఇన్సూరెన్స్, 50వేల మట్టి ఖర్చులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర హామీలు ఇచ్చినా, ఇంకా అమలు చేయటం లేదు. పి.ఆర్.సి. ఎరియర్స్, లెప్రసీ, పల్సపోలియో, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉంటున్నాయి. వీటికి తోడు పారితోషికాలు కూడా ప్రతి నెలా రావటం లేదు. దీంతో ఆశా వర్కర్లు అనేక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇంకా అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయి. వీటన్నింటినీ పరిష్కరించే విధంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చీఎవీ కు నిధులు పెంచాలని ఆశా వర్కర్లు కోరుతున్నారు. కావున పై సమస్యలు పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. లేనిపక్షంలో ఆశ వర్కర్లు ఐక్యమై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సంతోష్ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శ్యామల నాయకులు రాణి దేవమ్మ నిర్మల గోపమ్మ రేణుక దుర్గా చంద్రకళ సంగమేశ్వరీ కవితా లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పిల్లలకు దుస్తుల పంపిణీ

చెన్నారావుపేట మార్చి 17 (ప్రజా తీర్పు)



ప్రజా పాలన లో భాగంగా చెన్నారావుపేట 1 మరియు 2 అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు నూతన దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ మధురిమ, సూపర్వైజర్ రాధ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను తల్లులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా మొదటి 1000 రోజులు శిశువు ఆరోగ్యానికి ఎంతో కీలకమని, ఆ సమయంలో అందించే పోషకా హారం పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుందని వివరించారు. అనంతరం అంగన్‌వాడీ చిన్నారులకు కొత్త దుస్తులను అందజేశారు.చిన్నారుల ఎత్తు, బరువులను కొలిచి వారి ఎదుగుదలను నమోదు చేశారు. కేంద్రంలో వివిధ రకాల ఆకుకూరలు, ధాన్యాలు మరియు పోషకాహార పదార్థాలను ప్రదర్శించి తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు,తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయం వైపు రైతుల అడుగులు

రామడుగు, మార్చి 17 (ప్రజాతీర్పు ప్రతినిధి)

జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా రామడుగు రైతు వేదికలో మంగళవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయ విధానాలపై రైతులకు ముఖ్య సూచనలు అందించారు. ఈ సందర్భంగా రసాయన రహిత వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఖర్చులు తగ్గి లాభాలు పెరుగుతాయని మంత్రి వివరించారు. రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ఆచరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి డివిజన్ ఏడీఏ ప్రియదర్శిని, రామడుగు మండల వ్యవసాయ అధికారిణి త్రివేదిక, రామడుగు సర్పంచ్ మోయిస్, దత్తోజిపేట సర్పంచ్ గంట్ల అంజలి రవీందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# శంకరంపేట్ (ఆర్) పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి.వి. శ్రీనివాస రావు

మెదక్, మర్చి 17 (ప్రజా తీర్పు ):



మంగళవారం శంకరంపేట్ (ఆర్) పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో స్వాధీనం చేసుకున్న వాహనాలు, వివిధ కేసుల్లో ఉన్న వాహనాల వివరాలను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరగాలని, స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదును తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు ఆదేశించారు. అలాగే స్టేషన్ పరిధిలో ఉన్న కేడీలు, అనుమానితులు, రౌడీషీటర్లపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తింపు పరికరాల ద్వారా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఆస్తి సంబంధిత నేరాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను హాట్‌స్పాట్లుగా గుర్తించి నిఘా కట్టుదిట్టం చేయాలని, ప్రజల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని సూచించారు. స్టేషన్ రికార్డులు ఎలాంటి పెండింగ్ లేకుండా నిర్వహించాలని, పెండింగ్ కేసులపై నిరంతర సమీక్ష చేసి, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సైబర్ నేరాల నివారణకు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతిరోజూ వాహనాల తనిఖీలు నిర్వహించాలని, అనుమానాస్పద వాహనాలను వెంటనే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది కేటాయించిన ప్రతి పాయింట్‌ను కచ్చితంగా తనిఖీ చేయాలని, డయల్--100 కాల్స్‌కు తక్షణ స్పందన ఇవ్వాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ రాష్ట్ర పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన డిజిటల్ వ్యవస్థలను సమర్థవంతంగా ఉపయోగించి నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడిన జిల్లా ఎస్పీ, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని, అప్పగించిన పనులను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. విధి పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తనను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. ఈ తనిఖీల్లో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ నారాయణ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# తహాశీల్దార్‌కు మహేశ్వరం మండలం బీజేపీ నాయకులు వినతి





### హామీలు అమలు చేయాలని డిమాండ్

**(వై యాదగిరి మహేశ్వరం ప్రజా తీర్పు రిపోర్టర్) మార్చి17**

మహేశ్వరం మండల తహాశీల్దార్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని,అలాగే మండల పరిధిలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి,వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి,పేదలకు గృహ నిర్మాణ పథకం,రైతులకు రైతు భరోసా,భూ సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో పురోగతి లేదని విమర్శించారు. మండలంలో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు భరోసా సమయానికి అందక అప్పులపాల వుతున్నారని తెలిపారు. అలాగే ఆసరా పెన్షన్లు అర్హులకు అందకపోవడంతో వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే ఆమోదించి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## పెద్దపులి నాగారం గ్రామంలో 8వ వార్డులో నీటి సమస్య పరిష్కరించిన నూతన పాలకవర్గం

**(వై యాదగిరి మహేశ్వరం ప్రజా తీర్పు రిపోర్టర్)... మార్చి 17**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో 8వ వార్డులో నీటి సమస్య చాలా రోజుల నుండి ఉన్నది ఆ సమస్య మేము గెలిచిన వెంటనే తీరుస్తాం అని ఎన్నికలో భాగంగా మాట ఇవ్వడం జరిగింది బుధవారం గ్రామ సర్పంచ్ బండారి లింగం చేతుల మీదుగా ఓపెనింగ్ చేయడం జరిగింది 8వ వార్డు సభ్యులు రాణమ్మ కుమారుడు బూరుల నవీన్ కుమార్ మాట్లాడుతూ... గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ల సహకారంతో ఈ యొక్క వార్డులో బోరు వేసి ప్రజలకు నీరు అందించినట్టుగా పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు.. పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, వార్డు మెంబర్లు కోర్ర రవి, తో పాటు కృపానందం, శరత్ రెడ్డి, తోట్ల నరసింహ బాలరాజ్, గ్రామ ప్రజలు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నట్టుగా.. బూర్గుల నవీన్ కుమార్ తెలియజేశారు.

## 2 బి ఎచ్ కె కాలనీ లో వాణిజ్య సముదాయాలను వేలం పద్ధతిలో విక్రయం

**(వినోద్, ప్రజా తీర్పు మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా)మార్చి 17 :-**



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో 16 2 బి ఎచ్ కె కాలనీ లలోని 992 వాణిజ్య సముదాయములను వేలం పద్ధతిలో విక్రయించడానికి మార్చి నెలాఖరు వరకు తగు ఏర్పాట్లు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాలు లో జరిగిన సమావేశంలో డిప్యూటీ కమిషనర్స్, కాప్రా, నాచారం, దుండిగల్ మరియు గాజులరామారం, అసిస్టెంట్ కమిషనర్ కీసర మరియు నిజాంపేట్, సబ్ రిజిస్టర్ ఆఫీసు అధికారులు అలియాబాద్ ఘటకేసర్, కీసర, కుత్బుల్లాపూర్ మరియు కాప్రా మరియు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ 2 బి ఎచ్ కె పర్యవేక్షణ అధికారులు, ప్రాజెక్టు డైరెక్టర్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా వారితో సమావేశమై 2 బి ఎచ్ కె కాలనీల సమీపంలో గల వాణిజ్య సముదాయాల స్క్వేర్ .ఫీట్ విక్రయ ధర మార్కెట్ రేటును గమనించి ఆ ధరను కనీస ధరగా నిర్ణయించి 3% నుండి 10% కు ముందస్తు హామీ సొమ్ము (జువీణ) జమ చేసేలా ప్రతి పాదనలు తయారు చేయవలసినదిగా ఆదేశించారు. ఇట్టి 2 బి ఎచ్ కె వాణిజ్య సముదాయములను విక్రయించగా వచ్చిన డబ్బును అదే కాలనీలోని పనుల కోసం మాత్రమే వినియోగించాలి అని నిబంధనలు ఉన్నాయని తెలియపరిచినారు.



## కోహెడలో కొలువైతున్న హరిహర సుతుడు అయ్యప్ప

- ఈనెల 19 నుండి 23 వరకు ప్రతిష్ఠ మహోత్సవం

**కోహెడ, మార్చి 17 (ప్రజాతీర్పు ప్రతినిధి )**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం లో కొలువు తీరనున్న హరిహరసతుడు అయ్యప్ప స్వామి ప్రతిష్ట మహోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. అయ్యప్ప భక్తులు అంతా కలిసి ఏకమై దాతల సహకారంతో స్వామి ఆలయాన్ని అత్యంత సుందరంగా నిర్మించారు. స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు ఏర్పాటులు ముమ్మరంగా సాగుతున్నాయి. శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం పురస్కరించుకొని ఈనెల 19 నుండి 23 వరకు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా పరివార దేవత, ధ్వజస్తంభ, పదునెట్టాంబాడీ ప్రతిష్ట, సహస్ర కలశ మహా కుంబాబిషేకం, దివ్య మహా పడిపూజ మహోత్సవం నిర్వహించనున్నారు. స్వస్తి శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత ఋతువు, శుక్ల పక్షం, అమావాస్య 19వ తేదీ గురువారం నుండి 23వతేదే సోమవారం ఉదయం 10-18 నిమిషాలకు వృషభలగ్న సుముహూర్తమున శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి ప్రాణప్రతిష్ట, గణపతి, సుబ్రహ్మ ణ్య స్వామి వారాల స్థిర యంత్ర ప్రతిష్ట మహోత్సవం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోహెడ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయ అధికారులకు సిబ్బందికి ఆహ్వాన పత్రిక అందజేశారు. గ్రామస్తులు, భక్తులను ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలు అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేసేందుకు కళాశాల పంపిణీ కార్యక్రమం కోసం పేర్లను నమోదు చేసుకుంటున్నారు. ఐదు రోజుల పాటు అత్యంత వైభవంగా శాస్త్రోప్తంగా నిర్వహించనున్న ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు, అన్నదాన కార్యక్రమానికి అవసరమైన సౌకర్యాలను నిర్వాహకులు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నారు. అలాగే భక్తులు పెద్ద సంఖ్యలో తల్లి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసి అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.



## కోహెడలో బిజెపి శ్రేణుల నిరసన

### తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పణ

**కోహెడ, మార్చి 17 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ఆరు గ్యారెంటీల మోసాలపై నిరసనగా భారతీయ జనతా పార్టీ శ్రేణులు మంగళవారం సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కోహెడ మండల శాఖ నేతృత్వంలో నిరసన, అనంతరం తహిసిల్దార్ చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల శాఖ అధ్యక్షుడు జాలిగం రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా ఇంకా ఆరు గ్యారంటీలను అమలు చేయలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని అన్నారు. ముఖ్యంగా మహిళలకు ప్రతి నెల ఇస్తానని చెప్పిన 2500 రూపాయలు, 500కు గ్యాస్ సిలిండర్, అవ్వ తాతలకు పించన్ పెంపు ఎగనామం పెట్టారని ఆరోపించారు. అలాగే రైతు భరోసా"కు భరోసా లేకుండా పోయిందన్నారు. రైతు భరోసా అందించడానికి అనేక కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు.రైతు కూలీలకు రైతు భరోసా మంగళం పాడిందన్నారు. ప్రధానంగా ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలో రూ.15 వేల రైతు భరోసా అందిస్తామని ప్రకటించి రూ.12 వేలకు కుదింపు చేసి రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు. యువ వికాస పథకాన్ని గాలికి వదిలేసిందన్నారు .5 లక్షల విద్యా భరోసా కార్డు పత్తా లేకుండా పోయిందని అన్నారు. పెన్షన్లు పెంచుతామని లబ్దిదారులను తీవ్రంగా మోసం చేసిందన్నారు. రూ. 4000 పెన్షన్ ఇవ్వడానికి హస్తం పార్టీకి చేతులు రావడం లేదని. గృహజ్యోతి పథకం కింద అర్హులైన వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే స్కీంను తూతూ మంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకుందని అన్నారు. ఆరు గ్యారెంటీ లను అమలు చేయలేని కాంగ్రెస్ సర్కార్ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని తెలిపారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మ్యాకాల రజినీకాంత్ రెడ్డి గుగ్గిళ్ల శ్రీనివాస్ ఖమ్మం రమేష్ రామంచ రాంచంద్రరెడ్డి కొండబత్తిని సతీష్ జాలిగం సంపత్ అందవేని రాములు గూడూరు కుమారస్వామి ఎడమల రాజు రెడ్డి అమ్ముల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కాసువాగు భూములపై కేఎల్ఆర్ కు రైతుల ఫిర్యాదు

**(వై యాదగిరి మహేశ్వర ప్రజా తీర్పు రిపోర్టర్)... మార్చి 17**

మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ మండలం బడంగ్ పేట డివిజన్ నాదర్ గుల్ గ్రామం సర్వే నంబర్ 613లో 373 ఎకరాలను ఓ ప్రైవేటు సంస్థ అక్రమంగా ప్రహారీ నిర్మిస్తున్నారని రైతులు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కేఎల్ఆర్ ... రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. కాసువాగు రైతులకు న్యాయం చేయాలని కోరారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కే. లక్ష్మారెడ్డితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు రైతులు. అక్రమంగా నిర్మిస్తున్న ప్రహరీ గోడలను తొలగించాలని... అవసరమైతే పోలీస్ బలగాల సహాయం తీసుకోవాలని లక్ష్మారెడ్డి సూచించారు. గత కొన్నేళ్లుగా కాసువాగు రైతులు ప్రైవేటు వ్యక్తుల చేతిలో ఇబ్బందులు పడుతున్నామని కిచ్చెన్న దృష్టికి తెచ్చారు. ఇందిరమ్మ పాలనలో సీలింగ్ భూములను పేదలు, బడుగు, బలహీన వర్గాలకు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.



## పన్నులు 100 శాతం వసూలు చేయాలి

- పారిశుద్ధ్య పనులు పక్కాగా చేయాలి.
- కలెక్టర్ గరిమ అగ్రవాల్.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) మార్చి 17:**

సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఇంటి, భవనాల పన్ను 100 శాతం వసూలు చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక అమలు, ఇంటి పన్ను వసూలు, పారిశుధ్య పనులు, నీటి సరఫరా, మున్సిపల్ బడ్జెట్, తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు, టీపీవోలు ఇతర అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఇంటి, భవనాల పన్ను లక్ష్యం రూ. 6 కోట్ల 99 లక్షలు కాగా, ఇప్పటిదాకా రూ.5 కోట్ల 66 లక్షలు వసూలు అయ్యాయని, వేములవాడ మున్సిపల్ పరిధిలో రూ.4 కోట్ల 54 లక్షలు లక్ష్యం కాగా, రూ.3 కోట్ల 18 లక్షలు వసూలు అయ్యాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. లక్ష్యం మేరకు పన్నులు వసూలు చేయించాలని ఆదేశించారు. దీంతో 15 వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. రెండు మున్సిపాలిటీల పరిధిలో నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సూచించారు. బోర్లకు మరమ్మత్తు చేయించాలని, పైప్ లైన్ లీకేజీ లేకుండా చూడాలని ఆదేశించారు. పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. పబ్లిక్ పార్క్ ల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలని, స్వచ్ఛంగా.. పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. ఏబీసీ కేంద్రాలను ప్రారంభించాలని సూచించారు. సెగ్రిగేషన్ షెడ్లు వినియోగంలోకి తీసుకురావాలని, తడి, పొడి చెత్త వేరు చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్లారెడ్డి 50వ వివాహ మహోత్సవంలో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం





**హైదరాబాద్, మార్చి 16 (ప్రజాతీర్పు )**

భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం హయాంలో కె చంద్రశేఖర రావు పరిపాలనలోనే మహిళలకు అధిక ప్రార్ధన లభించిందని, మాజీ మంత్రి శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కౌశిక్ రెడ్డి అన్నారు. 2026వ సంవత్సరం ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం పోచారం డివిజన్ చెరుకు బాలయ్య గార్డెన్లో పోచారం మాజీ కౌన్సిలర్ బద్దం మమత రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ చీరల పంపిణీ కార్యక్రమం ముందు నుంచే ప్రచారం చేయడం జరిగిందని ఉమ్మడి ఘట్కేసర్ మండలానికి చెందిన వెయ్యి మంది మహిళలు ఉదయం తొమ్మిది గంటలకు కొర్రెములలోనిలలోని చౌదరిగుడా ఫంక్షన్ హాల్ కు చేరుకోవడం జరిగిందని, అప్పటినుంచి ఎన్నో జానపద కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గత మూడు రోజుల నుంచి చీరల పంపిణీ కార్యక్రమం ఉంటుందని మహిళలకు తెలియజేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి సుమారు వెయ్యి మంది హాజరు కావడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా 50 వ వివాహ మహోత్సవం వసంతాలు పూర్తి చేసుకున్న పెళ్లి కొడుకు మల్లారెడ్డి మాట్లాడుతూ.. కెసిఆర్ హయాంలోని గొప్ప ప్రాధాన్యం లభించిందని మల్లారెడ్డి తెలిపారు. ప్రముఖులు ప్రసంగం తర్వాత చీరల పంపిణీ చేపట్టారు. మహిళలందరూ మహిళలు అందరూ.. తమకు చీర దొరుకుతుందో లేదో అన్న హడావిడిలా చీరల కోసం తోపులాట జరిగింది. ఈ కార్యక్రమం చివరికి గందరగోళం పరిస్థితి పరిస్థితులో చీరలు కార్యక్రమం జరిగింది. ఇట్టి పరిస్థితుల్లో చీరల పంపిణీ కార్యక్రమాన్ని నాయకులు ఆపడం చేశారు. తర్వాత మీటింగ్ హాజరైన మహిళల పేర్లు రాసుకొని, వారి యొక్క పేర్లు నమోదు చేసుకుని వారి వార్డులలోకి, కాలనీలకి వచ్చి ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ భద్రారెడ్డి, ఘట్కేసర్, పోచారం, బోడుప్పల్ దళితుల సర్కిలలో నుంచి వచ్చిన భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, మందాడి సురేందర్ రెడ్డి, మంద సంజీవరెడ్డి, నాయకులు బద్దం జగన్మోహన్ రెడ్డి, నర్రి కాశయ్య, బైర ఐలయ్య రమేష్ తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020